Reg. No. 1118. విడిపత్రిక ఒకఅణా.

ఆంధ్రపత్రిక

316159

Founder : K. NAGESWARA ROW

VOL 31. THE ANDHRA PATRIKA MADRAS, WEDNESDAY, 6-12-1944 No 202

ధనవంతులు మొదలు బీదలు వరకు
మూ సౌన్ మార్కు
పారిస్ వజ్రములనే
హెచ్చుగా కోరుచున్నారు!!!
T.S.తంగవేలుపిళ్లై & G.K.సుందరరాజన్
షరాఫు వ్యాపారము:
పెద్ద బజారు : రయచినాపల్లి :

చాంగ్‌కైషేక్ ఉద్యోగమార్పు

డాక్టర్ సూంగ్ చైనా కొత్తప్రధాని



చుంకింగ్, డిసెంబరు 4: చైనా ప్రజాస్వామ్యకార్యనిర్వాహకవర్గానికి ఇప్పటి వరకు మార్షల్ చియాంగ్‌కైషేక్ అధ్యక్షుడుగా పనిచేస్తుండేవారు. జపానుపై యుద్ధప్రకటనకే చియాంగ్‌కైషేక్ తన కాలాన్నంతటినీ వినియోగించదలచడంచేత, టి. వి. సూంగ్‌ను ఆ అధ్యక్షస్థానంలో నియమించారు.

ఈ కార్యవర్గానికి ఉపాధ్యక్షుడుగా పనిచేస్తున్న డాక్టర్ హెచ్. హెచ్. సూంగ్ ప్రస్తుతం అమెరికాలో వుంటూ తన పదవికి కూడా రాజీనామాఇచ్చారు. అతడి స్థానంలో ఉపాధ్యక్షుడుగాకూడా టి. వి. సూంగ్ నియమితుడైనాడు.

టి.వి. సూంగ్ జనరలిస్మో చియాంగ్‌కైషేక్‌కు ఒకవిధంగా బావ మరదుడు. చియాంగ్‌కైషేక్ పైపునకూడా సూంగ్‌పట్ల ఐదుమక్కువ కలిగి ఉంది. ఆమె మూడో సోదరి సూంగ్ భార్య.

క్వీయాంగ్ పతనమైతే,..

చైనా మిలిటరీ పరిస్థితినిగురించి రాయిటర్ ప్రత్యేకవిలేఖరి చుంకింగ్‌నుంచి ఇలా వ్రాస్తున్నాడు:

బర్మాగోడ్డుపై చైనాలో అంతిమస్థానం కున్మింగ్ నగరం. జపానువారు క్వీయాంగ్ పట్టణాన్ని పట్టుకున్నట్లయితే, చైనాసేనలు కున్మింగ్—చుంకింగ్ లమధ్య వేరేమార్గాలను ఉపయోగించడానికి వీలున్నది. మిలిటరీకారణాలచేత, ఈ కొత్త మార్గాలేవో బయటపెట్టడానికి వీల్లేకపోతున్నది. క్వీయాంగ్—చుంకింగ్ రహదారిపై క్వీయాంగ్ ఉనికి క్వీయాంగ్ జపానుసేనల వశమైనప్పటికీ, చైనావారికి చుంకింగ్—కున్మింగు నగరాలమధ్య వేరే మార్గాలు ఇంకా రెండున్నవి. ఈ రెంటిలో ఒకమార్గం ప్రస్తుతం ఉపయోగిస్తున్న మార్గానికంటే 10 మైళ్లుతక్కువే. కొద్ది మరమ్మతులతో రెండో దారికూడా బాగానే పనికివస్తుంది.

"గార్డియన్" విమర్శ

చైనాయుద్ధగమనాన్ని గురించి "మాంచెస్టర్ గార్డియన్" పత్రిక ఈకింది సంపాదకీయవ్యాసాన్ని వ్రాస్తున్నది:

"పశ్చాత్తాపపైన్యం బర్మాలో విజృంభించి చైనా రస్తాను త్వరలో విడిపించబోతున్నట్లు వార్తవస్తున్న యీ సమయంలోనే చైనా యుద్ధగమనం ఆనాటికాబాడు మరీ అధ్వాన్నంగా పరిణమిస్తుండడం దురదృష్టమనే చెప్పవలసి వుంటుంది. బర్మా సరిహద్దునంటి కున్మింగ్, చుంకింగ్‌లను పోయే రస్తాలైన జపాన్‌సేనలు క్వీయాంగ్‌కు శత్రుత్వగతిని పురోగమిస్తున్నవి. క్వీయాంగ్ సత్వరమే పడిపోతుందని చెప్పలేముగాని, ఆ నగరం పతనమయే పక్షంలో ఘోర ప్రమాదాలే సంభవిస్తాయనుకోవచ్చు. బర్మా-ఇండియాల నుంచి ఏ మార్గం ద్వారా చైనాకు సహాయాలు పంపడానికి వీలవుతుందో ఆ మార్గానికే ముప్పు ఏర్పడడం కాకుండా, హిమాలయ పర్వతాగ్రాలపై

(4-వ పేజీ చూడుడు)

టోకియోపై దాడి

విమానోత్పత్తిఫాక్టరీపై బాంబులు

వాషింగటను, డిశంబరు 4: టోకియో యుద్ధలోకుపోయి మరీ విమానోత్పత్తి ఫాక్టరీ ఆమెరికా గగనవిహారి విమానాలు బాంబులేశాయని అమెరికా నైసూచకశాఖ ప్రకటన తెలుపుతోంది. నవంబరు 24 వ తేదీని యీ లక్ష్యమీద దాడిజరిగినదనే. వాతావరణం నిర్మలంగా వుండినందున ముచిఫలితం చేకూరినట్లు తెలుస్తోంది. 4 జపానీపోరాట విమానాలు నాశమైనవి. 8 బహుశా ధ్వంసమైయుండవచ్చును. ఒక అమెరికన్ విమానం నష్టపోంది. జపాను విమానాల ఉత్పత్తికి యీ ముఖ్యమైన ఫాక్టరీ అత్యావశ్యకమైనది.

రాయిటర్.

భారీ విమానాశ్రయానికి ఉపద్రవం

క్యాండీ, డిసెంబరు 4: ఆసోసియేటెడ్ ప్రెస్ ప్రత్యేక విలేఖరి యిల్లా తెలుపుచున్నాడు: భారీమైన దక్షిణంగా 40 మైళ్లవరకు ముందుకునడిచిన చైనాసేనలు కొద్ది శత్రుప్రతిఘటన మాత్రమే ఎదుర్కొంటున్నవి. భారీమండి పశ్చిమాన కాతారకు బ్రహ్మపుత్ర ప్రాంతంనుంచి జపానువారిని చైనా 6 వ సేన వెడలగొట్టగలదు. భారీపట్టణాన్ని చుట్టుముట్టుతూ ఉన్న చైనీయులవల్ల ఆక్కడి విమానాశ్రయం వేరైపోయింది. భారీకు దక్షిణాన కూడా చైనాసేనలు చేరి యుండుటచేత జపానువారికి ఉపద్రవం హెచ్చుతోంది.

విమానదాడులు

బాంగ్‌కాక్ మాల్మీన్ రైలుమార్గాన బాకాపాంతకు 2 మైళ్లు తూర్పున గల హోన్లాడాకాయ దరి రైల్వే లక్ష్యాలపై మిత్రవిమానాలు దాడులు జరిపినవి.

శత్రునావల ముంపు

వాషింగ్టన్, డిశంబరు 4: పెసిఫికులో అమెరికా జలాంతర్గాములు 21 శత్రునావలను ముంచాయని ఒక నౌకాప్రకటన తెలుపుతున్నది. ఒక తేలిక క్రూయిజరు ఒక డిస్ట్రాయరు సహా వీటిలో కలవు. ఇంతవరకు మొత్తంమీద 874 జపాను నావలను అమెరికా జలాంతర్గాములు ముంచినవి. వాటిలో 82 యుద్ధనావలు కూడా చేరియున్నాయి (రాయిటరు)

ఇటలీలో మిత్రదాడి

పురోభివృద్ధి

లండను, డిశంబరు 1: మిత్రయుద్ధకార్యాలయప్రకటన యిలా తెలుపుతోంది:

బ్రిటిష్ అష్టమసేన బలాలు రావెన్నా, ఫెయెంజామధ్య బలమైన జర్మను రక్షణలను ధ్వంసంచేస్తూ ముందుకు వెళ్తున్నవి. ఈ రెండు స్థలాల మధ్యగల బాటలను మన సైనికులు యిప్పటికే తెగగొట్టి రక్షణలు యిరువైపులా ఒక ముఖ్యమైన రైల్వేస్టేషనుకూడా స్వాధీనం చేసుకొన్నారు. అనుకున్నదానికంటే పట్టణం పూర్తిగా శత్రువినిశ్శేషమైనట్లు కనబడుతుంది. ఆ పట్టణానికి ఉత్తరంగా జర్మను లేర్పరుచుకొన్న కొత్త రక్షణశ్రేణి కూడా మన వారు యిదివరకే స్వాధీనం చేసుకొని పోయారు.

ఫెయెంజాదగ్గర అమెరికనులు పదుశత్రు తిరుగుదాడులను ప్రతిఘటించారు. బ్రిటిషు భారతీయ దళాలు మరికొన్ని ఆగ్రపట్టణాలు పట్టుకున్నాయి.

శత్రువు అతిక్రమణం జరిపిన తిరుగుదాడిపట్ల మన సేనలు ఒక కొండప్రదేశం నుంచి తిరిగి ఉపద్రవాలు కలగకుండా వచ్చిందని సేజీ ప్రకటన తెలుపుతోంది

(రాయిటర్)

అస్ట్రియా సరిహద్దుకు 60 మైళ్లలో రష్యన్‌సేన

మార్షలు టోల్బుఖిన్ యుద్ధతంత్రం

మాస్కో, డిశంబరు 4: డాన్యూబు పశ్చిమంగా బుడాపెస్టు రస్తామీదుగా మార్షల్ టోల్బుఖిన్ సేనలు పురోగమిస్తూ హంగరీ ముఖ్యపట్టణానికి 40 మైళ్లలో ఉన్నాయి. అన్నిచోట్లలో రష్యనులదే పైచేయిగా నుండ ప్రస్తావపత్రిక తెలుపుతోంది. దక్షిణంలో మార్షల్ టోల్బుఖిన్ సేనల పోటు ప్రాముఖ్యతి వహిస్తున్నది. డాన్యూబుపశ్చిమ ఒడ్డువగల సోవియటు బాలాలు బుడాపెస్టుమీదికి నిరాఘాటంగా కమ్ముకొని పోగలవని విజ్ఞులు తలస్తున్నారు వానలవల్ల హంగరీలోని మార్గాలన్నీ బురదమయమైయున్నప్పటికీ రష్యనుల పురోగమన వేగం తగ్గలేదు.

మార్షల్ టోల్బుఖిన్ టాంకుదళాలు అస్ట్రియా సరిహద్దునుంచి 60 మైళ్లలో మాత్రమే ఉన్నాయి. డాన్యూబు పశ్చిమాన విస్తారమైన రంగంలో రష్యనులు మూడుమోటాలలో జర్మన్ శ్రేణులను చొచ్చుకొని పోయినట్లు దోయచున్నది. డాన్యూబుపాటిన రష్యన్ బలాలు అనేకచోటు ఉంటాయని తెక్కలు తేలుచున్నది. అందు చాలామంది ఉద్దండులను సైనికులున్నారు. విశేషంగా టాంకులు, ఫిరంగులు ఉన్నాయి.

నవ 4 వారాలలో హంగరీయందు సుమారు 21 వేల జర్మన్ హంగేరియన్ సైనికులు అస్త్రవిన్యాసం చేసి లొంగిపోయినట్లు మాస్కో రేడియో తెలుపుతోంది.

మార్షల్ టోల్బుఖిన్ సేనలు 60 మైళ్ల దూరంలో గల అస్ట్రియా సరిహద్దుకు, బుడాపెస్టుకు 70 మైళ్లలో గల బలాటన్ సరస్సును, అలు బుడాపెస్టుకు ఈశాన్యదిశ ముట్టడులు సాగిస్తున్నాయి. రష్యన్ బలాలు హంగరీ మధ్యభాగాన గల జర్మన్ కేంద్రం మెముదుగా చియన్నా చేరుకుంటే శత్రుసేనలను రెండుగా చీల్చివేయవచ్చునని మార్షల్ టోల్బుఖిన్ ఉద్దేశ్యం



అమెరికా కొత్త సహాయ విదేశాంగమంత్రి

వాషింగ్టన్, డిసంబరు 5: కొంతకాలం టోకియోలో అమెరికా రాయబారిగా వుండిన జోసెఫ్ గ్రూగారు అమెరికా సహాయ విదేశాంగమంత్రిగా రూజ్‌వెల్టుగారిచే నియమింపబడిరి.

సోవియటు టాంకుదళాలు విశేషంగా బలాటన్ సరస్సు ప్రాంతం ఫలమీపించుయనియు, అక్కడ తీవ్రపోరాటం సాగుతూ ఉందనియు జర్మను వార్తాసంఘం దెలుపుతోంది. బలాటన్ సరోవరం 40 మైళ్లు నిడివిగల యున్నాయు వడమైళ్ల ఆగ్నేయంలోనున్న బుడాపెస్టుకు 50 మైళ్లు నైరుతిగను ఉందని రాయిటరు తెలుపుచున్నాడు.

హంగరీలో బలాటన్ సరోవరం దునాపోల్టువార్ ప్రాంతం మధ్య రష్యనులు పురోగమించారు. ఇతర రష్యనుబలాలు, కపోవుసార్ పశ్చిమ జిగెట్వార్ వద్ద ఆపివేయబడ్డాయని జర్మను ప్రకటన తెలుపుచున్నది. (రాయిటరు)

రాజప్రతినిధితో నరేంద్రమండలి భేదాభిప్రాయం

స్థాయిసంఘం రాజీనామా

ఒడంబడిక మార్పు హక్కుపై వివాదం

(స్వకీయవిలేఖరి)

న్యూఢిల్లీ, డిసెంబరు 4: నరేంద్రమండలి స్థాయిసంఘ సభ్యులందరూ కలిసి రాజీనామా ఇచ్చారు. రేపు సమావేశం కావలసిన నరేంద్రమండలి వార్షికసభ వాయిదా పడింది. ఎప్పుడు మళ్లీ జరిగేదీ తెలియదు. ఖచ్చితంగా నాధికార ప్రకటన ఏమీ వెలువడక పోయినా ఈ రెండు ఉదంతాలు పల్లడి అయినవి. అధ్యక్షుడు భోపాల్ నవాబు, ఉపాధ్యక్షుడు నవానగర్ జాంసాహెబు, సభ్యులందరూ నిన్నరాత్రి రాజీనామా ఇచ్చారు.

అపూర్వఘటన

నరేంద్రమండలి చరిత్రలో ఇది అపూర్వమైన సంగతి ఇప్పట్లో సర్దుబాటు కాగలదనే ఆశ సంస్థానాధిపతులకే లేదు. అయితే సర్దుబాటుకు ప్రయత్నిస్తూనే ఉంటారు. రాజీనామానిచ్చిన సభ్యులలోపాయకారీగా కలుసుకొని నరేంద్రమండలి సభ జరపాలా, ఇంకేం చేయాలి అనే సంగతులు ఆలోచిస్తారు.

ఇలా ఎందుకు జరిగిందో ఏమో సాధికారంగా ఏమీ తెలియదు. కాని వైస్రాయికి మండలికి ఉత్తరప్రత్యుత్తరాల్లో భేదాలు వ్యక్తమై ఇక చర్చించిగాని సమాధానపడ జాలనిగాని లాభమనిపించనంతగా పొరపాటులు తోచినట్లు తెలుస్తుంది.

ఈ రాజీనామా సందర్భం, అయోమయంగా ఉంది. స్థాయిసంఘం నరేంద్రమండలివల్ల ఏర్పాటైంది. కనుక రాజీనామాలు మండలికి దాఖలుచేయాలసింది. కాని రేపు జరగవలసిన మండలి భంగపడిపోయినందున రాజీనామాల సంగతి తేలదు ఇపుడు స్థాయిసంఘం ఉందో లేదో తెలియదు.

ఊహలు

లాబీల్లో ఏమనుకుంటున్నారంటే గడిచిన వేసంగిలో మండలివారు వైస్రాయి దగ్గిరకు రాయబారం వెళ్లిన తర్వాత, ఒక మెమోరాండం పంపుకున్నారు అందులోని అంశాలను పురస్కరించుకొనే ఇంతవరకూ వచ్చిందని.

నిన్నటి సమావేశంలో స్థాయిసంఘం వారు తమకూ వైస్రాయికీ పొసగకున్న సంగతులను గురించి తమ ఉద్దేశాలు చెల్లడిస్తూ ఒక తీర్మానము తయారుచేసి రేపటి మండలి సమావేశంలో చర్చించాలని నిశ్చయించారట మండలివారు చర్చించే విషయాలన్నీ స్థాయిసంఘంవారూ వైస్రాయి ఏకీభవిస్తేనేగాని ప్రస్తావించరాదు. ఈ విషయాలను గురించి అలా మనస్సులు కలియనందున స్థాయిసంఘ సభ్యులు రాజీనామా ఇవ్వవలసి వచ్చింది.

వివాదం వివరాలు

ఈ పరిణామానికి కారణం ఇటీవల వేసెల్ప్రభువు సంస్థానాధిపతులకు వ్రాసిన లేఖయే యని తెలియుచున్నది.

సంస్థానాధిపతులతో బ్రిటిషుప్రభుత్వం కుదుర్చుకొన్న సంధి పత్రాలను కాలానుగుణంగ అన్వయించే హక్కు ప్రభుత్వానికి ఉంది; ఈ కాలపు సౌకర్యాలు విశేషాధికారాలూ కోరుతూ సంస్థానాధిపతులు సంధిపత్రాలు పరమపవిత్రాలంటం పొడికూడు; సమ్మతిన పరిపాలన పెట్టక సంస్థానాలవారు తమ విధాయకం నెరవేర్చరాదని ఈ లేఖలో వైస్రాయి వ్రాశాడట.

మధ్యవర్తిత్వం

సంస్థానాలకూ బ్రిటిషిండియాకూ లేదా బ్రిటిషు ప్రభుత్వానికి తగువచ్చినప్పుడు నరేంద్రమండలి మధ్యవర్తిత్వం ఒప్పుకోనని కూడా స్పష్టంగా చెప్పాట్ట

సంస్థానాల కూడలి

సంస్థానాలను కొన్నిటి కొన్నిటికి ఒక కూటంగా కలిపే విషయాలో సంప్రదించవలసిరాలేదు. సంప్రదిస్తే సంప్రదించవచ్చు కాని ఎప్పుడూ సంప్రదించి తీరాలని లేదు అని వైస్రాయి ఖండితంగా తెలిపాడు.

రాజ్యాంగ విషయాలు

బ్రిటిషుప్రభుత్వం అధికారం ఈ దేశపరం చేస్తేగాని రాజ్యాంగం మార్చితేగాని సంస్థానాలు వాటికవే విడిగా ఉండాలో

2 వ పేజీ చూడుడు

పశ్చిమయూరపియన్ రాజ్యాల సమాఖ్య

బెల్జియం శాసనసభలో రానున్న ప్రశ్నపరంపర

బ్రస్సెల్స్, డిసెంబరు 4: పశ్చిమ యూరపియన్ రాజ్యాల సమాఖ్య విషయమై బెల్జియం శాసనసభలో ఈ వారం అతి ప్రధానమైన ప్రశ్నలు రాబోతున్నట్లు తెలుస్తున్నదని రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. పశ్చిమ యూరప్‌లో రవ్యన్ ప్రాబల్యం కారణంగా బెల్జియం స్వాతంత్ర్యానికే భంగం రావచ్చునని కొందరి అభిప్రాయం.

తాను అనుసరించదలచిన విదేశాంగ విధానం కారణంగా మంత్రివర్గ విస్తరణకు పీర్లాట్‌కు తగినవ్యక్తులు లభ్యం కావడం లేదని తెలుస్తున్నది.

భవిష్యత్ ప్రభుత్వాలు

ఉండవలసిన తీరు

లండన్, డిసంబరు 4: నెదర్లాండుల పార్లమెంటు ఎన్నికలు 1939 లో జరిగాయి. అప్పుడు ప్రారంభమైన పార్లమెంటు 1942 తో గడువు తీరిపోయింది. ప్రస్తుతం ఆ దేశానికి పార్లమెంటు లేదు. ఆదేశపు రాజ్యాంగం ప్రకారం పార్లమెంటు గడువును పొడిగించటానికి వీలులేదు

ఈ రాజీనామా సందర్భం, అయోమయంగా ఉంది. స్థాయిసంఘం నరేంద్రమండలివల్ల ఏర్పాటైంది. కనుక రాజీనామాలు మండలికి దాఖలుచేయాలసింది. కాని రేపు జరగవలసిన మండలి భంగపడిపోయినందున రాజీనామాల సంగతి తేలదు ఇపుడు స్థాయిసంఘం ఉందో లేదో తెలియదు.

ఊహలు

లాబీల్లో ఏమనుకుంటున్నారంటే గడిచిన వేసంగిలో మండలివారు వైస్రాయి దగ్గిరకు రాయబారం వెళ్లిన తర్వాత, ఒక మెమోరాండం పంపుకున్నారు అందులోని అంశాలను పురస్కరించుకొనే ఇంతవరకూ వచ్చిందని.

నిన్నటి సమావేశంలో స్థాయిసంఘం వారు తమకూ వైస్రాయికీ పొసగకున్న సంగతులను గురించి తమ ఉద్దేశాలు చెల్లడిస్తూ ఒక తీర్మానము తయారుచేసి రేపటి మండలి సమావేశంలో చర్చించాలని నిశ్చయించారట మండలివారు చర్చించే విషయాలన్నీ స్థాయిసంఘంవారూ వైస్రాయి ఏకీభవిస్తేనేగాని ప్రస్తావించరాదు. ఈ విషయాలను గురించి అలా మనస్సులు కలియనందున స్థాయిసంఘ సభ్యులు రాజీనామా ఇవ్వవలసి వచ్చింది.

వివాదం వివరాలు

ఈ పరిణామానికి కారణం ఇటీవల వేసెల్ప్రభువు సంస్థానాధిపతులకు వ్రాసిన లేఖయే యని తెలియుచున్నది.

సంస్థానాధిపతులతో బ్రిటిషుప్రభుత్వం కుదుర్చుకొన్న సంధి పత్రాలను కాలానుగుణంగ అన్వయించే హక్కు ప్రభుత్వానికి ఉంది; ఈ కాలపు సౌకర్యాలు విశేషాధికారాలూ కోరుతూ సంస్థానాధిపతులు సంధిపత్రాలు పరమపవిత్రాలంటం పొడికూడు; సమ్మతిన పరిపాలన పెట్టక సంస్థానాలవారు తమ విధాయకం నెరవేర్చరాదని ఈ లేఖలో వైస్రాయి వ్రాశాడట.

మధ్యవర్తిత్వం

సంస్థానాలకూ బ్రిటిషిండియాకూ లేదా బ్రిటిషు ప్రభుత్వానికి తగువచ్చినప్పుడు నరేంద్రమండలి మధ్యవర్తిత్వం ఒప్పుకోనని కూడా స్పష్టంగా చెప్పాట్ట

సంస్థానాల కూడలి

సంస్థానాలను కొన్నిటి కొన్నిటికి ఒక కూటంగా కలిపే విషయాలో సంప్రదించవలసిరాలేదు. సంప్రదిస్తే సంప్రదించవచ్చు కాని ఎప్పుడూ సంప్రదించి తీరాలని లేదు అని వైస్రాయి ఖండితంగా తెలిపాడు.

రాజ్యాంగ విషయాలు

బ్రిటిషుప్రభుత్వం అధికారం ఈ దేశపరం చేస్తేగాని రాజ్యాంగం మార్చితేగాని సంస్థానాలు వాటికవే విడిగా ఉండాలో

2 వ పేజీ చూడుడు



అమెరికాకు ప్రయాణమగుచున్న విజయలక్ష్మీపండిట్, ఆమె కుమార్తె రీటా నన్య.

కాంగ్రెస్ నాయకుల విడుదలపై ఊహలు

పాట్నా, డిసెంబరు 4: ప్రస్తుతం జైళ్లలో ఉన్న శాసనసభాసభ్యులను వచ్చే జనవరి ఆఖరులోగా విడుదల చేస్తారని అనుకుంటున్నారని "ఇండియన్ నేషన్" ఢిల్లీ విలేఖరి వ్రాశాడు.

కాంగ్రెస్ కార్యవర్గ ఘనసభ్యుల విడుదల ఆతర్వాత జరగనుందని ఆక్కడి విషయజ్ఞుల అభిప్రాయమట. వీరిలో ముందు దేనిని విడుదలచేయాలో, తరవాత దేనిని విడుదల చేయాలి అని ఒక పట్టికతయారవుతోందట.

రాజేంద్రప్రసాద్‌గారిని ముందుగా, వల్లభాయ్ పటేల్‌గారిని ఆఖరికిన్నీ విడుదల చేస్తారని అనుకుంటున్నారు.

(యు ప్రె)

గ్రీస్‌లో విషమపరిస్థితి

ప్రభుత్వానికి బ్రిటిష్‌సేనాని మద్దతు

జాతీయైక్యత విచ్ఛిన్నమైందని ప్రధాని ప్రకటన

ఏథెన్స్, డిసెం 4: గ్రీస్ రాజధాని ఏథెన్స్ నగరంలోనూ, పిరాస్ రేవులోనూ గ్రీస్ ప్రభుత్వం సైనికశాసనాన్ని అమలు జరిపింది. జాతీయ వర్గాలకు చెందినవారు నిన్న జరిపిన అల్లరులే ఇందుకు కారణం. ప్రజల సౌకర్యం నిమిత్తం రేవుకు చేరిన పరిఘరాలను సైతం ఇంకా తొలగించలేదు. గ్రీక్ జాతీయవిముక్తి దళాలకు చెందిన అనేకవేలమంది నిరాయుధులపై గ్రీక్ పోలీసులు కాల్పులు సాగించారు. ఏథెన్స్‌లో, పిరాస్‌రేవులో ప్రభుత్వం కర్ఫ్యూ ఉత్తర్వునుసైతం ప్రవేశపెట్టింది. ఏథెన్స్‌లో జరిగిన సంఘర్షణలలో మరణించినవారు, తుపాకులు సైతం ఉపయోగించబడినవి. దేశపైన్యాన్ని, గోటిల్లా దళాలను ప్రభుత్వం రద్దు చేయదలచి ప్రకటించిన నిర్ణయానికి అక్షేపణగా దేశభక్తులు నగరంలో పెద్ద ఊరేగింపు జరిపారు.

పనివాళ్లసమ్మె

విద్యుత్‌యంత్రాగారంలో పనిచేస్తున్న ఉద్యోగులు సమ్మెఫలితంగా ఏథెన్సునగరం అంధకారబంధురమైపోయింది. ప్రభుత్వ కార్యాలయంలో మాత్రం ప్రత్యేక విద్యుత్కేంద్ర సహాయంతో దీపాలు వెలిగించారు.

ప్రధాని పాపండ్రియో నిన్నరాత్రి కొవ్వొత్తి వెలుతురులో తన రేడియో ప్రసంగాన్ని చదవవలసి వచ్చింది.

"ఆదివారంనాడు జరిగిన విషాదసంఘటనకు నాహృదయం చేదనపడుతున్నది ఈ సంఘటనకు బాధ్యత పూర్తిగా అతివాదులదే." అని ప్రధాని రాయిటర్ ప్రత్యేకవిలేఖరికి తెలియజేస్తున్నాడు.

నిన్న ఉదయం జరిగిన పోలీసుకాల్పుల సందర్భంలో ఏథెన్సులో ముగ్గురు పోలీసులు మరణించిరి.

స్కోబీసేనాని ఉత్తర్వు

గ్రీక్ జాతీయ విముక్తి సైన్యానికి చెందిన దానాపు 820 మంది ఏథెన్స్-పిరాస్ ప్రాంతంలో ప్రవేశించారనీ బ్రిటిష్ సేనలు వారిని నిరాయుధులుగా చేసినవనీ జనరల్ స్కోబీ కార్యాలయం ప్రకటన తెలియజేస్తున్నది. జాతీయ సైన్యానికి చెందినవారు ఏథెన్స్, పిరాస్ నగరాలకు ఆవలగావున్న మారథాన్ డాంబద్దకుకూడా రాకూడదని జనరల్ స్కోబీ శాసించాడు. అర్ధరాత్రి తర్వాత ఆక్కడికివచ్చే సైనికులను శత్రువులుగా భావించడం జరుగుతుందట. పోలీసు నివాసాలనుంచి జాతీయ సైన్యానికి చెందినవారు తక్షణమే ఖాళీచేయాలని ఆజ్ఞాపించారు. అట్లా ఖాళీచేయకపోతే బలంతోనైనా నెట్టివేస్తారట. ఏథెన్స్‌లో మిలిటరీ ఉద్యోగులూ, జాతీయ సైనికవర్గాలూ జరిగిన సంఘర్షణలో జాతీయ సైనికులదే పైచెయ్యిగా వున్నట్లు తెలుస్తున్నది.

గ్రీక్ ప్రజలను ఉద్దేశించి జనరల్ స్కోబీ ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు!

"అల్పసంఖ్యాక వర్గాలకుచెందిన కొందరు గ్రీసుక్షేమానికి భంగం కలిగించి, అంతరంగిక అశాంతిని లేవదీయడానికి పూనుకున్నారు. అందువల్ల గ్రీక్ ప్రభుత్వం సైనికశాసనాన్ని అమలుజరిపింది. స్వేచ్ఛగా ఎన్నికలుజరిగి న్యాయసమ్మతమైన ప్రభుత్వం ఏర్పడేవరకూ నా శక్తికొద్దీ ప్రస్తుత గ్రీక్ ప్రభుత్వానికి సహాయపడడానికి సంకల్పించుకున్నాను"

నిన్న ఉదయం ఏథెన్సులో జరిగిన ప్రదర్శనను పోలీసు కాల్పుల ద్వారా అణచివేయడంలో ప్రభుత్వచర్యను చాలామంది బ్రిటిషువారు సమర్థిస్తున్నారని ఏథెన్సులోని రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు.

పర్షియా చమురుపై హక్కు

పరదేశాలపరంచేయరాదనిపార్లమెంటు తీర్మానం

లండన్, డిసెంబరు 4: పర్షియా చమురు సందర్భంలో ఇక ముందు ఏ పర్షియన్ ప్రభుత్వమూ ఏ విదేశ ప్రభుత్వానికీ రాయితీలు ఇవ్వరాదని ఒక సభ్యుడు ప్రవేశపెట్టినబిల్లును పర్షియన్ పార్లమెంటు అంగీకరించింది.

చమురుకు సంబంధించిన వ్యవహారమంతా ఇక పర్షియన్ల చేతుల్లోనే ఉండాలి. పార్లమెంటుతో సంప్రతించకుండా ఏ పర్షియన్ ప్రభుత్వమూ పర్షియన్ చమురు ఉత్పత్తులను విదేశ ప్రభుత్వాలకు అప్పగించరాదని కూడ తీర్మానంలో సూచింపబడెను.

పర్షియా చమురుసమస్యకు సంబంధించి ఇది చాలా ముఖ్యమైన సంగతి అనీ, ఇదివరకటి ప్రభుత్వంకంటే ఈ ప్రభుత్వం ఇంకా రెండాకులు ఎక్కువ చదువుతోందనీ రాయిటర్ రాజకీయ విలేఖరి వ్రాశాడు.

మొహమ్మద్ సయ్యద్ ప్రభుత్వం యుద్ధ, యుద్ధసేవకూ విదేశీయుల కెవ్వరికీ చమురు రాయితీలివ్వరాదని ఉద్దేశపడింది. ఇప్పుడు చర్చకు వచ్చినబిల్లు, ఉత్తర పర్షియాలో ఇప్పుడు చమురురాయితీల నిచ్చేందుకు ఇష్టపడే సందర్భంలో రష్యా కోరికప్రకారం చేయాలని ఇప్పటి నూతన బాయత్ ప్రభుత్వాన్ని కోరుతోంది అట్లా చేసేముందు ఈ ప్రభుత్వం పార్లమెంటు విశ్వాసాన్ని పొందవలసి ఉంటుంది.

బాయత్ ప్రభుత్వం ఇంకకు ముందు ఒకసారి పార్లమెంటులోని విశ్వాసపు ఓటును పొందింది. అయితే చమురు విషయంలో తాము అవలంబించే విధానమేమిటో ప్రకటించడానికి వారు పూనుకున్నట్లు వార్త లేమీలేవు.

శత్రువిమానదాడులు

లండను, డిసెంబరు 4: నిన్న వుదయం నుంచి యీ ఉదయంవరకు ఇంగ్లండు దక్షిణప్రాంతపైకి జర్మను విమానాలువచ్చి అస్తిపట్టు, జనహాని కలిగించినవి.

ఆర్నెమ్ ప్రాంతం జలమయం

అగడ్తలను జర్మనులు ధ్వంసం చేశారు

లండను, డిసెంబరు 4: జర్మనులు రైన్‌నది వద్దవున్న అగడ్తలను ధ్వంసం చేసినందువల్ల ఆర్నెమ్ ప్రాంతమంతా విపరీతంగా జలమయమైపోయిందని నెదరియన్ సేనలు తెలియజేస్తున్నట్లు 'సుప్రీమ్' కార్యాలయం నుంచి రాయిటర్ ప్రత్యేక విలేఖరి వ్రాస్తున్నాడు. నీరు మరీ విపరీతంగా కమ్ముకువచ్చే పక్షంలో మిత్రదళాల అగ్రభాగాలు వెనుకకు తగ్గవచ్చు.

నవమసైన్య రంగంలో జ్యూలిచ్‌వద్ద శత్రువు ప్రతిఘటన ఇంచుమించు సమాప్తమైనట్లేనని కూడా తెలుస్తున్నది. రోర్ నది పశ్చిమ ఒడ్డున ఇప్పటికి కొన్ని జర్మన్ రక్షణ స్థానాలు మిగిలివున్నవి.

ప్రథమసైన్యం ఇండీనదిదాటి ఆవతల పర్వతమవున్న రైలుమార్గాన్ని చేరింది. దక్షిణదిశన మెర్రోడ్‌పు 600 గజాల దూరంలోకి మిత్రసేన చేరింది.

తృతీయ సైన్యానికి చెందిన 2 కాల్బలదళాలు, ఒక కవచదళం యీ రోజు కొత్త ముట్టడి ప్రారంభించి 2½ మైళ్లు పురోగమించినవి. సార్ బ్రూకెన్ శుకేవలం ఆరున్నర మైళ్ల దూరంలో వున్నవి.

సార్ నదివద్ద జనరల్ పాటన్ సేనలు ప్రస్తుతం 16 మైళ్ల నిడివిగల రంగంలో విస్తరించివున్నవి. సార్ లూబెర్గ్ పట్టణంలో సగం మిత్రవశమైంది. సీజ్‌ఫీల్డ్ ప్రదేశంనుంచి జర్మనులు నదవైగా అమెరికనులపై ఫిరంగి కాల్పులు సాగిస్తున్నారు.

తృతీయసైన్యం సార్ లూటర్న్ నగర దక్షిణంగా పశ్చిమాన్నుకు మరొకసారి దాటి జర్మనీలో ప్రవేశించినవి. జర్మనీలోగల మిత్రసేనలు యిప్పుడు 12 మైళ్ల నడిగడ రంగంలో చేరినట్లు తెలుస్తున్నది.

ఆల్సేస్‌లోని సిస్టాట్ పట్టణం పెద్దతెలుజక్కను. ఇది మిత్రసేనలు వశపడినదని జర్మన్ వార్తాసంస్థ ప్రకటిస్తున్నది.

ఆగ్నేయహాలెండులోని వాన్సమ్ బ్రిడ్జి హెడ్‌నుంచి తమసేనలు ఖాళీచేసినవని జర్మనీకి విదేశవార్తాసంస్థ ప్రకటన.

ఫ్రెంచిసేనలు ఆల్సేస్ మైదాన పరిసరాల్లోవున్న థాన్‌పట్టణాన్ని సమీపిస్తున్నవి.

నెదర్లాండ్సుపై జర్మనులు ఆక్కడనుంచి బ్రిటిషుసేన ఎటూ కదలడానికి వీల్లేకుండా కాల్పులు సాగిస్తున్నారని రాయిటర్ ప్రత్యేకవిలేఖరి వ్రాస్తున్నాడు.



మద్రాసు రేసులు

1944 — 45

9—12—44 శనివారం

నైజాముస్ కప్

మరుసటి సోమవారం రోజు

13—12—44 బుధవారము

WANTED

WANTED MATRICS, NON-Matrics for sub agencies establishments in Madras Presidency. Apply: The Indo Finance & Transportation Corporation, Delhi.

నోటీసు

ఇందుమూలముగా సమస్త జనులకు తెలియజేయునది యేమనగా, నందిగామ తాలూకా గుమ్మడి దుర్రు కాపురస్తులైన నా భర్త గారైన కొమరగిరి సర్వనారాయణరావుగారికి యిక్కడికి షుమారు రెండు మాసములనుంచి మనస్వస్థత లేకుండావుండగా యిప్పటికి షుమారు మూడు రోజులక్రిందట వారిని మా గ్రామస్థులు కొంతమంది నాకు తెలియకుండా గ్రామమునుండి లేవదీసుకొని వెళ్లినారు. నా పేర నా భర్తగారు 12-8-1944 తేదీన వ్రాయించి యిచ్చిన వుయిలు నామాట వ్యతిరిక్తముగా కొన్ని దస్తావేజులు వ్రాయించుకొనవలెనని నన్నరు గ్రామస్థులు మోసపూర్వకమైనట్లుగా నాకు తెలియవచ్చినది. అట్టివి యేవైనా దస్తావేజులు వగయిరా కాగితములు నా భర్తగారివల్ల యెవరైనను వ్రాయించుకునిన యెడల అవి చెల్లనేరవు.

కొమరగిరి విజయలక్ష్మమ్మ,
గుమ్మడిదుర్రు 2-12-44

గనోక్వెల్

అన్నిసెగలను అద్భుతముగ తగ్గించును. అన్ని మందుల షాపులలో దొరకును. ఈశ్వర ఫార్మసీ, మద్రాసు.

నెరసిన వెండ్రుకలు

రంగులు వాడవద్దు, మా వాసననూనె వాడి నెరసిన మీ వెండ్రుకలను 60 ఏండ్లవరకు నల్లపడునట్లుచేసికొనుడు. మీకంటి చూపుగూడ బాగుపడును. తలనొప్పి నయమగును. తల కొంచెంగా నెరిస్తే రు 2-8, యింకా కొంచెం యెక్కువగా నెరిస్తే రు 3-8, తలంతా నెరిస్తే రు 5 లు బుడ్డి కొనుడు. మా నూనె పనిచేయకపోతే ఖరీదు రెండింతలు డబ్బు వాపసుచేస్తాం.

Vaidyaraj AKHIL KISHORE RAM, No. 34, P. O. Katrisarai (Gaya).

మనసాతదేవి

శగలు, అంటు, గనేరియారు వజ్రాయుధం - అనుపాన చందిని పహా రూ. 2—8—0 పి. వి. ఏ. అండ్ కో., పెరికేడు, నెల్లూరుజిల్లా.

దాదా అండ్ కో., పి. టి. మద్రాసు.

HONEY
Naturstonic
FOR YOUNG & OLD
PLANTERS COFFEE PROPAGANDA
GUNTUR. BRANCHES ALL OVER ANDHRA

గంటల సంవాంగము

తారణ సం॥ మార్గశిర బ॥ సప్తమి 1944 సం॥ డిసంబరు 6 బుధవారం

బ॥ స పూర్తి మఘ రా 3-51 వర్జ్యం ప 1-15 మొ 2.59 వ.

బ॥ సప్తమి డిసంబరు 7 గురువారం సూ॥ స ఉ 8-17 పుష్య తె 6-12 వర్జ్యం ప 12.38 మొ 2-24 వ

ఆంధ్రపత్రిక

తారణ సం॥ మార్గశిర బ॥ సప్తమి

బుధవారము

ఆహారపదార్థముల ధరలు

నేటి సంగ్రామము ప్రారంభమగుటకు పూర్వము జర్మనీ వాణిజ్య పరిశోధక సంఘమువారు ఆహారపదార్థములవిషయమై వివిధ దేశముల స్థితిగతుల పరిశీలించి ఒక నివేదికను ప్రకటించియుండిరి. ప్రాచ్యదేశములలో ఒక్క జపాన్ తప్ప మిగిలిన దేశము లన్నియు స్వయంసమృద్ధముగ నున్న వని ఈ నివేదిక విశదీకరించెను. అన్య దేశముల కెగుమతి చేయగల స్థితిలో లేకున్నను భారతదేశము తన ప్రజావసరములకు సరిపడ ఆహారపదార్థముల నుత్పత్తిచేయుచున్నట్లును, ఈ నివేదిక స్పష్టపరచినది. అప్పటి పరిస్థితులును అంత ఆందోళనకరముగ లేవు.

యుద్ధతాకిడి భారతదేశమునకు తగిలినదిమొదలు భారతీయులకు ఆహారసమస్య గడ్డుగ పరిణమించినది. 1943 నుండి నేటివరకును ఆహారపదార్థములలో ఏర్పడినలోటు తీరనేలేదు. ప్రభుత్వము ఉత్పత్తి నధికముచేయుటకును ఉత్పత్తిఅయిన సరకును సమానముగా పంచుటకును, ఆ సరుకును అందరికి అందుబాటులో నుండు ధరలకు అమ్మకము జరుపుటకును దఫాలవారీగ ప్రయత్నముల చేయుచునే యున్నది. కాని నేటికిని అది క్లిష్టసమస్యగనె యున్నది.

ప్రభుత్వము వారు, ఉత్పత్తి నిమయమై యుపేక్షించి, ముందుగ పదార్థముల ధరను నిర్ణయించి అసలే క్లిష్టముగ నున్న పరిస్థితులను మరింత క్లిష్ట మొనర్చిరి. ధరల పెరుగుదలకు నిజమైన కారణముల గ్రహించి, ధరలు తగ్గివచ్చుటకు అనుసరించవలసిన పద్ధతుల ఆదిలో అనుసరించక కాలయాపన చేసి ఉత్పత్తిదారులలో అసంతృప్తిని కలిగించిరి. కొనుగోలుదారులకు సరుకు అలభ్యమైనది. ప్రభుత్వ పద్ధతి ఏ వర్గమునకును, అటు విక్రయదారులకు గాని, ఇటు కొనుగోలుదారులకుగాని ప్రయోజనకారి కాలేదు.

ప్రభుత్వము క్రయముగా, ధరల కంట్రోలును ఆచరణయందుంచి, అధికోత్పత్తి వైపు దృష్టి మరల్చి, ఉత్పత్తిదారులకు అదనపు సౌకర్యములు కలిగించి విక్రయశాలలందు సరుకు అధిక మగునట్లు చేయ బ్రయత్నించెను. ఈ కృషి ఫలితములు ఏమాత్రము సంతృప్తికరముగ లేవని అధికారవర్గము అంగీకరించినది. ఉత్పత్తిని హెచ్చుచేయు రైతులలో నుత్సాహము లేకున్నది. ప్రభుత్వము నిర్ణయించిన ధరలు తమకు గిట్టుబాటుగ లేవని రైతువర్గము వారు అసంతృప్తిని ప్రకటించుచు, అధిక ధరల కనేషించి తమ సరకును బర్జీపూర్వకముగ విక్రయించుటకు మానిరి. తన్మూలముగ ప్రభుత్వము రైతులనుండి ధాన్యమును సేకరించుటకు కొన్న సిబ్బంది ప్రయత్నము 1944-45 సంవత్సరమున దాదాపు 50 లక్షల రూపాయల ఖర్చుకు లోనైనది. అన్నిదేశములకు ఆర్థికమాంద్యము ఆవరించి ధరలు పాతాళముగ పడిపోయిన సంవత్సరములలో రైతులనుండి సరుకులను సేకరించవలసిన అవసరమే లేకుండెను. అంతియేగాక ఆ సంవత్సరములందు వ్యవసాయోత్పత్తి కూడ హెచ్చుగనే యుండెను. నాటిధరలకు, నేడు దాదాపు మూడురెట్లు పెరిగినను రైతులు తమ సరుకు విడుదలకు విముఖులై యుండుటకు కారణములను ప్రభుత్వము గమనింపవలయును. ఆర్థికమాంద్యము దినములలో మధ్యతరగతి ప్రజలు నేటి దుస్థితికి నచ్చి యుండలేరు.

ఆహారధాన్యములకు స్థిరమైన ధరలు ఉండునట్లు చేయుటకు మద్రాసు ప్రభుత్వము వారు ఈ సంవత్సరము 116 లక్షలను వినియోగించ నిశ్చయించిరి. వినియోగవిధానమును వివరించుచు గావించిన ప్రకటనయందు ప్రశంసాపాత్రములగు అంశములు కొన్ని గలవు. ఆహారపదార్థముల ధరల నిర్ణయము పంపకములలోనే ప్రభుత్వ బాధ్యత ఉన్నది. అటు ఉత్పత్తిదారులకును, ఇటు కొనుగోలుదారులకును న్యాయ మగు ధరలను నిర్ణయించి ఆ ప్రకారము అమ్మకము కొనుగోలు జరుగునట్లు చేయవలెను. ఇందుకు ఆలస్యముగ నైనను, మద్రాసు ప్రభుత్వము పూనుకొన్నందుకు సంతసింపవచ్చును.

అన్యరాష్ట్రములకు స్వరాష్ట్రావసరముల నిమిత్తము కొనుచున్న గోడుమవగైరా పదార్థములపై వచ్చుదండుగను ప్రభుత్వమే భరించుచున్నది. ఆ రాష్ట్రము నందలి విక్రయ రేటుకు కొని, రవాణా ఖర్చులను ప్రభుత్వమే భరించి ఈ రాష్ట్రమునందు స్వరేటుకు విక్రయించుటవలన దాదాపు 50 లక్షల రూపాయల నష్టము కలుగునని ప్రభుత్వము అంచనా. యుద్ధమువలన ఏర్పడిన అసాధారణ పరిస్థితులలో ప్రజావసరముల విషయమై ప్రభుత్వము చరించవలసిన పద్ధతి ఇదియే. రాష్ట్రీయులు గోడుమలను హెచ్చుగ వాడునట్లు చేయుటకు తామిట్టి నష్టమును భరించియు గోడుమల కొని అమ్ముచున్నట్లు ప్రభుత్వమువారి ప్రకటనయందు దెలుపుచున్నారు. ప్రభుత్వము వారు ఈ దృష్టియనే ఇతర వ్యవసాయ సరుకులయెడల కూడ అనుసరించిన నేటి క్లిష్టస్థితి నష్టలు నష్టుటకు సందేహము లేదు.

ఈ సందర్భమున అమెరికా ప్రభుత్వము, దక్షిణ అమెరికాలోని కొన్ని దేశములు అవలంబించిన విధానమును ప్రభుత్వవర్గములు గమనించుటవసరము. ఆ ప్రభుత్వములు వ్యవసాయదారులు పండించు సరుకు సరుకునకు అనుకూలమగు విక్రయశాలలు అమరనపుడు తామే సరియైన ధరలకు సరుకును కొని అనుకూలమగు ధరలు వచ్చువరకు తమ ఆధీనములందుంచుకొని తన్మూలముగ కలుగు లాభనష్టములను భరించుచున్నవి.

మద్రాసు ప్రభుత్వము వారు ప్రారంభించిన ఈ యుక్తవిధానము ప్రతిపదికమాత్రమే సరి, ముగ్గంచు ఈ విధానమును విస్తరింపచేసి ఉత్పత్తిదారులకును, కొనుగోలుదారులకును అనుకూలమగు ధరలు నిర్ణయించి రాష్ట్రమందలి వ్యవసాయ ఆర్థికవిధానమును సుస్థిరపరచు నిర్ధారణలపై నుండునట్లు తగుమార్పు ఏర్పాటులు చేయుదురని ఆశించుచున్నాము.

శాసనసభ ఆవరణంలో అధ్యక్షుని అధికారము

పంజాబు అసెంబ్లీలో చర్చ

లాహోరు, డిసెంబరు 4: నేటి పంజాబు అసెంబ్లీ సమావేశం ప్రారంభమైనప్పుడు కమిటీ 7 సంవత్సరములుండి ప్రభుత్వ పక్షపు స్థానాలకు ప్రక్కన హాజరైనచుచు దిన మస్సెంబ్లీ సభ్యులు ఆబోర్డుమను వర్గములకై ప్రత్యేకింపబడిన స్థానములందు కూర్చొనిరి.

ప్రశ్నోత్తరముల సమయమున సి. రాజగోపాలాచారిగారి ప్రణాళికనుగురించి అభిప్రాయం తెలపవలెనని ఇండియా ప్రభుత్వంవారు పంజాబు ప్రభుత్వమును కోరిరా అని ఒక సభ్యుడు ప్రశ్నించెను. ఇండియా ప్రభుత్వంవారి కిట్టికోరిక తెలపలేదనియు, పంజాబు ప్రభుత్వమువారి విషయమై ఇండియా ప్రభుత్వమున కెట్టి అభిప్రాయము తెలపలేదనియు ప్రధాని ప్రత్యుత్తరమిచ్చెను.

మాజీమంత్రి ప్రకటనకు అనుమతి నిరాకరణ

పిమ్మట గవర్నరుగారిచే మంత్రిపదవి నుండి డిస్మిస్ చేయబడిన సర్దారు పొకసు హాయతుఖానుగారు ఒకప్రకటన గావింపనభ్యర్థుని అనుమతిని కోరెను. శాసనసభా నిబంధనల ననుసరించి రాజీనామా ఇచ్చిన మంత్రియే శాసనసభలో తన రాజీనామా విషయమై ప్రకటన గావింపవచ్చుననియు డిస్మిస్ చేయబడిన మంత్రికి ప్రకటన గావించు సాక్కలేదనియు ఒక సభ్యుడు ఆక్షేపణ తెలిపెను. గవర్నరుగారు డిస్మిస్ చేయుటకు పూర్వము తాను తన ఉద్యోగమునకు రాజీనామా ఇచ్చినట్లుగ సర్దారు పొకసు హాయతుఖానుగారు తెలిపి. తదనంతరం రాజీనామా లేఖ అందలేదని ప్రధాన మంత్రిగారు చెప్పిరి. ప్రధాన మంత్రిగారిలో ప్రధాన మంత్రి మేజరు మీదనే తాను రాజీనామా లేఖనుయందు సంతకముచేసి ఇచ్చినట్లుగ పొకతుహాయతుఖానుగారు చెప్పిరి. కొంతవాగ్వాదం జరిగిన పిమ్మట తన రాజీనామా విషయమై ప్రకటన గావించుటకు అధ్యక్షుడు పొకతుహాయతుఖానుగారికి అనుమతి ఇవ్వలేదు

పోలీసులు సభ్యుని అటకాయింపవచ్చునా?

అటుపిమ్మట కాంగ్రెసుపార్టీ వాయకుడు చౌదరి మహమ్మదు హసానుగారు ఒక అసెంబ్లీసభ్యుని హక్కులకు భంగం కలిగిన విషయమునగూర్చి అధ్యక్షునకు తెలియచేసెను. అసెంబ్లీసభ్యుడును, కాంగ్రెసుపక్షమునకు చేరిన దివాన్ చమను లాలుగారు సభలోనికి ప్రవేశించుచుండగ ఒక సి. ఐ. డి. పోలీసు ఉద్యోగి అతనిని అటంకపరచెనని యు ఈ సందర్భములో శాసనసభ్యుల హక్కులను అధ్యక్షుడు పరిరక్షింపవలెనని చౌదరి మహమ్మదు హసానుగారు విజ్ఞప్తి గావించిరి. చమనులాలగారు సభా సభ ఆవరణములోనే యున్నారనియు, వారిని సభలోనికి అధ్యక్షుడు పిలిపించి వివరములను తెలిసికొనవలసినదనియు ఒక సభ్యుడు సూచించెను.

అసెంబ్లీ ఆవరణలో పోలీసులకు అధికారము కున్నదనియు, అందుచే ఎట్టి నిషేధపు టుత్తరువులు అమలుపరుచునప్పుడు చమనులాలుగారిని సభలోనికి రప్పించ అధ్యక్షునికి అధికారమున్నదని కొందరు సభ్యులు వాదించిరి. కాని అధ్యక్షుడు ఈ వాదమును అంగీకరింపలేదు.

లాహోరు నగరంలో కొంతమంది అసెంబ్లీసభ్యులున్నారనియు, అసెంబ్లీ సమావేశములో పాల్గొనకూడదని వీరిపై నిషేధపుటుత్తరువులు అమలుపరుచునట్లయితే, ఇవి అక్రమమనియు మా యొకసభ్యుడు అధ్యక్షునకు తెలిపెను. ఈ విషయమై ప్రశ్నకంగ తనతో చర్చింపవలెనని అధ్యక్షుడు ఆక్షేపించు కోరెను.

బ్రిటనులోని భారతసంస్థలు

వార్షికసమావేశం తీర్మానాలు

కరాచి, డిశంబర 4: నిన్న నేడు ఇచ్చట బ్రిటనులోని భారతసంస్థల ఫెడరేషను సమావేశం జరిగెను. కరాచి వాస్తవ్యులు సి. యస్. దీవాన్‌గారు అధ్యక్షత వహించిరి.

భారతజాతీయ కాంగ్రెసు విధానాన్ని కార్యక్రమాన్ని ఆమోదిస్తూ, భారతప్రభుత్వము సర్వోన్నతాధికారి నుండుట వీరధ్రువుల అభివర్ణిస్తూ భారతదేశంలో వ్యాపించిన ఆర్థిక దుస్థితికి ప్రభుత్వమువారి విధానం కారణమని సూచిస్తూ తీర్మానాలు గావింపబడెను.

కాంగ్రెసు నాయకులను ప్రభుత్వమువారు విడుదల చేయవలయుననియు, బ్రిటనులోని అన్న భారతవిద్యార్థులు ఒకటిగ కలసి పనిచేయవలయుననియు కోరుతూ పలు తీర్మానాలు గావింపబడెను.

సరేంద్రమండలి స్థాయి సంఘం రాజీనామా

ఒకటి మినహా అన్నీ

లేదా ఏ కేంద్ర ప్రభుత్వంలో ఏనా పార్టీకైనా మెజారిటీ ఉన్నదో ఆ పార్టీ ఎందులో చేరాలో నిర్ణయించుకొనే సందర్భమిదే అని ఆయన చెప్పెనని తెలియవచ్చెను. అదేమీ ప్రస్తావించలేదు. ఆ సంస్థాధీశులు కోరితే అదేమీ కాదు. దేన్నీ కోరని వైస్రాయి నిరాకరించాడు.

ఆదాయపు పన్ను

ఇలాగే ఆదాయపుపన్ను విధి విధానాలనుచేసే విషయంలోనూ ఉభయులకీ పడలేదు. యుద్ధవ్యయాలకిచ్చే సామ్రాజ్య సంస్థానాలకూ పన్ను ఇవ్వవలెనా? కంట్రాక్టులు లేదా వారైనా సంస్థానాలవారులేదా వారికి కూడా సంస్థానాలలోనే సామ్రాజ్య పన్నులు చేయాలని పిలిచినదన. అదంతా నిర్ణయించే హక్కు ప్రభుత్వానికే ఉండి; మీ మాట ఒప్పుకోనని వైస్రాయి జవాబు. ఇది చాలా గట్టి ప్రశ్నగా తేలింది. యుద్ధవస్తువులు సరఫరాచేసే కంట్రాక్టర్లు బొగ్గు మెండలైన ముడిసరుకులన్నీ స్వదేశసంస్థానాలకిచ్చి దిగుమతి చేసినవారు కులతయారు చేసి ప్రభుత్వానికి ఇచ్చి ఆదాయపుపన్ను తప్పించుచున్నారు. అందుకని ఇచ్చేపన్ను బ్రిటిషిండియాలోనే ఇస్తే వైసరాయ్ పన్ను వసూలు చేయవచ్చు. ఇది సంస్థానాధిపతులకి హితవుగాలేదు. కంట్రాక్టర్లు ఆదాయపుపన్ను ఇవ్వకుండా పోనివ్వమని ప్రభుత్వ్యమంటుంది. ఇదుగో రెండు ఉపాయాలు ఆలోచిస్తున్నాడు.

(1) సంస్థానాల్లోని కంట్రాక్టర్లతో బేరాలు మాటాడటం, (2) బ్రిటిషిండియా నుంచి సంస్థానాల కిపుడు ప్రత్యేకించి పరుకులు రవాణా చేస్తున్నారు, అది ఆపివేయటం.

యుద్ధానంతరవ్యవస్థ

ఇకో అంశం. అయిదువందలపైచిల్లర సంస్థానాల్లో చిన్నచిన్నవి చాలా కున్నవి. యుద్ధానంతరం తలపెట్టే పనులకి ఆర్థికంగా కావలసిన హంగుగాని మరేవీగాని వీటికి లభ్యంకావు. బ్రిటిషిండియా ఆర్థికంగా సాయపడకపోవచ్చు. మరి సంస్థానాలు రకు స్వామిత్వం కొంత వగులుకోకపోతే ఇదెలా సంభవం?

యుద్ధానంతరం తలపెట్టే పునర్నిర్మాణకార్యక్రమంలో సంస్థానాలెంతవరకు పాల్గొనగలవని అడిగితే అన్ని పునర్నిర్మాణ సంఘాల్లోను క్రయసంఘాల్లోను ప్రాతినిధ్యం కావాలనీ పరుకులు సమర్థిగా అవసరమనీ జవాబుచెబుతూ బ్రిటిషిండియానుంచి పెట్టుబడులు సంస్థానాలకు కదలిపోతున్నవనే ఆరోపణ రుజుచేయగోరారు. ఈ విషయంలో నూ వీరి వైఖరి అంత అనుకూలంగా లేదని వైస్రాయి భావించాడు.

ఇకముందు

ఇతకూ ఈ విషయంలో సంస్థానాధీశులందరూ కొనగట్టుకొని ఐకమత్యంతో ప్రవర్తించారు. రాజీనామాలను నరేంద్రమండలివారు అంగీకరించి కొత్త ఎన్నికలు జరిపి నుర్వీ స్థాయిసంఘం ఏర్పడనే వరకూ నరేంద్రమండలిలో ప్రతిష్టంభన ఏర్పడినట్లే. అయితే వీరిలో ఈవికమత్యం ఎంతవరకూ నిలుస్తుందో చూడాలి. ఇది కొద్దిశాలపు కలుపుగోలుతనమేనని వారే భయపడుతున్నారు.

వైస్రాయితో అధ్యక్షుని సంభాషణ

న్యూఢిల్లీ, డిసెంబర్ 5: నరేంద్రమండలి స్థాయిసంఘసభ్యులు రాజీనామా లిచ్చిన తర్వాత నరేంద్రమండలి అధ్యక్షుడు భూపాల్ నవాబుగారు ఇవ్వాళ వైస్రాయితో మాట్లాడారు. తరువాత విల్బర్‌ఫోర్సుకి యత్నిస్తున్నారని తెలుస్తోంది. వాయిదావేసిన మండలిసభ రేపెంతో జరుగునుందేమో.

ఫ్రాన్సు రష్యాల స్నేహం ఉత్తమోత్తమమైనది

జనరల్ డిగాల్ అభిప్రాయం

మాస్కో, డిసెంబరు 4: ఫ్రాన్సు రష్యాల స్నేహం ఉత్తమోత్తమమైనదనీ, ఫ్రెంచివారికది అత్యంత తృప్తికరమైనదనీ జనరల్ డిగాల్ అభిప్రాయం నెలిపుచ్చాడు. మాస్కోలో ఫ్రెంచి రాయబారి కార్యాలయంలో జరిగిన విందునందర్భంలో ఆయన పై అభిప్రాయం వెల్లడించాడు.

డిగాల్‌కు స్టాలిన్‌విందు

లండను, డిసెంబరు 5: డిగాల్ నాయకత్వంలోని ఫ్రెంచి విప్లవకారుల ప్రభుత్వానికి విందులు ఇచ్చిన మార్షల్ స్టాలిన్ పక్షాన పాల్గొనేవారుగా మాస్కోలోని రష్యా ప్రభుత్వోద్యోగులు పాల్గొనేవారని మాస్కోనుండి రష్యా ప్రభుత్వోద్యోగులు విడుదల చేస్తున్నారు.

త్రిస్సులో పరిస్థితి

ప్రోసిక్యూషన్ కేసు

కరాచీ, డిసెంబరు 4: బ్లాక్ మార్కెట్ కేసులో ముద్దాయిలైన భారతవర్తకులు, వారి న్యాయవాదులు సోమవారం పెట్టుకున్న ప్రాథమిక వాదాలన్నీ చీఫ్ జస్టిస్ సర్ గాడ్‌ఫ్రే కిన్సు తోసివేశారు.

జయప్రకాశనారాయణగారి కేసులో తీర్పు

ఇండియా ప్రభుత్వపు ఉత్తర్వులో దురుద్దేశంలేదు

లాహోరు, డిసెంబరు 4: సామాజిక సత్యాగ్రహమునకై ఇండియా ప్రభుత్వం జారీచేసిన ఉత్తరువు దురుద్దేశముతో చేసినది కాదనియు ఆయనను ఎలుకుచేత నిర్బంధవాసంలో ఉంచారో అ నేరాలకు శిక్షాభయమైన న్యాయవిచారణ జరుగవలసి యున్నదనియు కోరుచు లాహోరు హైకోర్టులో జయప్రకాశ నారాయణగారు పిటిషను దాఖలుచేశారు. భూలాభాయి దేశాయిగారు పిటిషనరు తరపున వాదించారు.

తీర్పు

ఈ పిటిషను త్రోసివేస్తు లాహోరు హైకోర్టు న్యాయమూర్తి ఈ క్రింది రీతిగా తీర్పునిచ్చెను:—

పిటిషనరైన జయప్రకాశనారాయణగారు కాంగ్రెసు పరిక్రమంకుమిటీ మెంబరై యున్నాడు. హరిజనోద్ధరణ సెంట్రలు జైలులో రాజకీయ ఖైదీగానుండగా అక్కడినుంచి తప్పించుకొని పారిపోయినాడు. కనుక ప్రజాశాంతి రక్షణకొరకున్నూ, యుద్ధకార్యము సమర్థంగా నిర్విఘ్నంగా కొనసాగే నిమిత్తమున్నూ అట్టి వానిని నిర్బంధవాసములో ఉంచినారని చెప్పవలసి వస్తోంది. అతనిని నిర్బంధవాసములో ఉంచవలెననే ఉత్తరువు అందునిమిత్తమై ఇండియా ప్రభుత్వం జారీచేయలేదని సూచించడం సాధ్యమైనదని కాదు. జయప్రకాశనారాయణద్వారా కొన్ని రాజకీయవ్యవహారములను గూర్చిన సమాచారములను సంపాదించవలెననే ఆయనను నిర్బంధవాసంలో ఉంచుతున్నారనే దురుద్దేశం ఇండియా గవర్నమెంటుకు ఆరోపించడానికి వీలులేదు. ఇండియా గవర్నమెంటువారు కృత్రిమ సంకల్పంతో వ్యవహరిస్తున్నారా లేదా అనేవిషయమై మాత్రమే హైకోర్టు విచారణ చేయవలసి యున్నది.

పత్రికా వార్తలు

డిటినియ్యాల విడుదల

మదరాసు, డిసెంబరు 5: మదరాసు ప్రభుత్వంవారు యీ దిశవల డిటినియ్యాలను ఎట్టి షరతులులేక విడుదలచేసిరి:—

ఎం. అనంతశయనయ్యంగారు, ఆర్. బి. రామకృష్ణరాజుగార్లు (తిరుత్తుణి) కె వెంకటరమణాచార్లు, ఎన్. పి జీవరెడ్డిగార్లు (అనంతపురం) ఎస్. కామేశ్వరరావు, పూసపాటి సిద్ధి సుబ్బారావు, గరిమెళ్ల సత్యనారాయణ, నాయుడు రామకృష్ణరావుగార్లు, (విశాఖపట్నం జిల్లా)

శ్రీ సత్తిరాజు రామమూర్తిగారు

పి॥ గో॥ జిల్లా కాంగ్రెసు నాయకులు శ్రీ సత్తిరాజు రామమూర్తిగారు తణుకు పూరు జెయిలునుంచి మూడు వారాలు పెరోల్ పైనిన్న విడుదల అయ్యారు.

పెనిసిలిన్ బ్లాక్ మార్కెట్ గుమాస్తా కేసు

మదరాసు, డిశంబరు 5: ప్రెసిడెన్సీ కాలేజి మాజీ హెడ్ గుమాస్తా శ్రీ పి. జి. రామనాథయ్యగారు కాలేజి పైకం రూ. 7410 పైచిల్లర మొత్తము దుర్వినియోగ పరచుకొన్నట్లు ఆరోపింపబడిన కేసులో స్పెషల్ జడ్జీగారు యీ దినం రాజధాని ప్రధాన మేజిస్ట్రేటు యెదుట మళ్లీ కొంత సాక్ష్యం నొక్కిరి. కేసు విచారణ రేపటికి వాయిదా వేయబడెను.

ఉద్యోగుల మార్పు

డా॥ మ. ఇన్చార్జిగారు, నెల్లూరుజిల్లా పర్యవేక్షకులుగా డా॥ జి. మాధవప్రభుగారి స్థానే నియమింపబడిరి.

సి. వాల్టేరావుగారు విశాఖపట్నం నుండి తూర్పుగోదావరి డిస్ట్రిక్టుకు మార్చబడిరి.

శ్రీ కొంతి రామమూర్తిగారు

మదరాసు, డిసెంబరు 5: శ్రీ కొంతి రామమూర్తిగారు ఐ. సి. ఎస్. కి వదిలిన యీ పూరు వచ్చి 11 వ తేదీన ప్రభుత్వం ఆజ్ఞయు జరుగవచ్చి పుచ్చుకొనుచున్నారని తెలియుచున్నది.

మదరాసు స్ట్రైక్ మెకిన్

యూనివర్సిటీ సెనెటుగారు, డ. ఇ. వాకిజ్ఞ సంస్థాధ్యక్షులు వదలకు మెమోరియల్‌గా 1945 వ 14వ నియమం రద్దు చేసిరి.

భారతప్రైవేటులకు హెచ్చు వేతనాలు

మద్రాసు, డిసెంబరు 4: ఈ మధ్య బ్రిటిషు ప్రభుత్వం ఉద్యోగులకు ఇచ్చిన వేతనాల పెంపుతారని తెలిస్తోంది. (స్వ వి.)

త్వరలో విజయం సాధించవలెను

శత్రువుకు వ్యవధి ఇవ్వడం ప్రమాదం

లండను, డిసెంబరు 4: ఇంగ్లాండులో ప్రచురింపబడుతున్న సండే ఎక్స్‌ప్రెస్ అనే పత్రిక చాలా ఎక్కువ ప్రచారం గల పత్రిక. ఈ పత్రిక తాలూకు రమారమి 20 లక్షల ప్రతులు ప్రతిదినం అమ్మకమవుతూ ఉంటాయి ఈ పత్రిక "రహస్యాయుధం" అనే శీర్షికతో యీ క్రింది రీతిగా ఒక సంపాదకీయ వ్యాసం ప్రకటించింది:

"1940 సం॥లో జర్మనులు ఈ సంగ్రామంలో యీచుమించు సంపూర్ణవిజయం సాధించినట్టి స్థితికివచ్చారు. సంగ్రామ విజయలక్ష్మి వారికి చేజిక్కినట్లుగానే భావించారు. ఇప్పుడు మిత్రరాజ్యాలమైన మనమంతా అదేస్థితిగా ఉన్నాము. అప్పట్లో జర్మనులకు చేజిక్కినదని భ్రమించిన విజయలక్ష్మి చేజారిపోయింది. కాబట్టి ఆ విషయం మరంతా జ్ఞాపకముంచుకొని ప్రవర్తించడం వివేకం. మనము ఓడిపోజాలము. జర్మనీ గెలవజాలదు. కాని, ఏ క్షణంలో నైనా ఏదైనా ఒక రహస్యాయుధం హఠాత్తుగా సిద్ధమై మనకు చేరువలో వున్న విజయలక్ష్మిని చేజిక్కకుండా అపహరించవచ్చును. ఈ సంగ్రామంలో అప్పుడే మూడు రకాల క్రొత్త జర్మను ఆయుధాలు అవతరించాయి. (1) రెక్కల బాంబులు (2) తారాచువ్వ విమానాలు (3) అంతరిక్షాయుధాలు ప్రయోగింపబడినాయి. ఇవన్నీ కూడా తారాచువ్వపై కెగిరినట్లుగా మనిషి లేకుండా మందుబలంతో, పెట్రోలుబలంతో పైకెగిరిపోయే ఆయుధాలు. ఇటువంటి వేమరొన్ని కొత్తరకాల ఆయుధాలుకూడా తయారు కావచ్చు. అటువంటిది తప్పకుండా అనివార్యంగా సంభవించగలదు.

కాని, ఈ పరిస్థితిలో మనం ఏమిచేస్తున్నాం? యుద్ధరంగాలలో మన దక్షిణ శ్రేణులను బలపరచుకొనుచున్నాము, నిజమే. ఇంతవరకు శత్రువును సాధించి విజయమును సాధింపగల్గినదుకు మనలో మనము అభినందించుకుంటున్నాము. యుద్ధంలో మనము గెల్చి సంతృప్తి పొందవలసిన పిమ్మట మనం ఏమిచేయవలసి ఉంటుందనే విషయమును గూర్చి చర్చలు సాగిస్తున్నాము.

కాని మనము యీసమయంలో యుద్ధతంత్రముమీదనే మన దృష్టిని లగ్నంచేసి వ్యవహరించడం వివేకం. యుద్ధారంభంలో అతిక్రమంగా మన ప్రతాపం చూపించడం యెంత అవసరమో, యుద్ధం సమాప్తికి వచ్చే యీ ఆఖరుదశలో కూడా మనం గట్టిపట్టుబట్టి అతివేగంగా విజృంభించి శత్రువును వ్యరధి యివ్వకుండా సంగ్రామం సమాప్తి చేయడం కూడా అంత అవసరమని గ్రహించాలి. ఆలస్యం చేస్తే ఆపద కొత్తవిస్కులు సంభవించవచ్చును. విజయం సాధించడానికి దీర్ఘకాలపోరాటం యెక్కువైతే చేయవలసిన స్థితివస్తుందో అప్పుడే మనము విజయం సాధించలేకపోతాము.

ఈ వ్యాసం కొన్నివర్గాలలో సంచలనం కలుగజేసినది. పశ్చిమరంగంలోని బ్రిటిషు సేనలకు సర్వసేనానియైన జనరల్ మాంటుగామెరీ ఇట్టి యుద్ధవిమర్శకు హర్షించుచున్నాడని ఇటలీ రాజకీయ ప్రముఖులు అనుకుంటున్నారు.

బెల్జియం దేశంలో ఆర్నెమాంజ్లో యుద్ధరంగమందు బ్రిటిషు లెఫ్టినెంటు కర్నలు జనరలు యేయకుండా స్తంభించి ఉంది. ఇటీవల మాంటుగామెరీ సేనాని అందరకు వచ్చియున్నాడు. ఆయన నుపు రాజుగారు ఫీల్డు మార్షలు బిరుదనిచ్చి సైన్యాధికారి దర్శనమును బహుళీకరిస్తారు గనుక దానిని స్వీకరించడానికి లండనుకు వచ్చారు.

ఈ సంగ్రామం యీ 1944 సంవత్సరంలో పూర్తి కాగలదని మాంటుగామెరీ సేనాని గత ఆగస్టు మాసంలో కూడా గట్టిగా అంచనా వేసుకున్నాడు. కాని యిప్పుడు అతని అంచనా వాస్తవరూపం జరగనందుకు అయనకే ఆశ్చర్యం గంగా ఉంది. ఇటీవలజరిగిన అనేకవిషయములను పూర్తి మాంటుగామెరీ చాలా చేదుగా అన్నాడు. యుద్ధరంగ్రం నడిపించడంలో మాంటుగామెరీకి స్వేచ్ఛగాని, తాను అధికార స్వాతంత్ర్యంగాని యిచ్చి యుండినట్లయితే, పరిస్థితులు మరొకరీతిగా మారిపోయి యుండేవి అని అతనిమిత్రులు అంటున్నారని "సండే ఎక్స్‌ప్రెస్" అనే పత్రిక వ్రాసింది. (పి. ప్ర. వి)

గాంధిజీ ఢిల్లీ ప్రయాణం

న్యూఢిల్లీ, డిసెంబరు 4: మహాత్మా గాంధి వచ్చు ఫిబ్రవరి నెలలో ఢిల్లీ వస్తున్నట్లు తెలిస్తోంది. కస్తూర్బా స్మారకనిధి ధర్మకర్తల సమావేశం ఫిబ్రవరి 17 ప్రాంతాల జరగనున్నదనీ, అధ్యక్షుని హోదాలో గాంధిజీ అక్కడికి వస్తారనీ ఆశిస్తున్నట్లు తెలిసింది.

గాంధిజీ ఢిల్లీకి వచ్చేట్లయితే, క్రిస్ రాయబారం గురించి చర్చించే అవకాశమే అధికమని. (యు. ప్రె.)

ఈ యుద్ధములో మితిలేని గొప్ప నష్టము

యుద్ధము ప్రారంభించినదాదిగా యుద్ధ నిమిత్తమై ప్రభుత్వమువారు నమ్ముటకు వీలులేనంత ధనమును వ్యయపరచినారు. ఇట్లు వ్యయపరచిన ధనములో చాల భాగము నిష్ప్రయోజనమైనందున మితిలేని గొప్ప నష్టము గలిగినది. అందువల్ల ఇన్ఫ్లేషన్‌కు, సామానుల బరీదు హెచ్చుటకు కారణమైనది.

ఎటుచూచిన ధనముయొక్క మారకపు విలువ చాల వరకు తగ్గిపోయినది. ప్రతియొక సామాను వెల యుద్ధమునకు పూర్వమున్న వెలకన్న ఇప్పుడు అనేకరెట్లు హెచ్చినది. అందువల్ల అనేకులు ఇప్పు డవగా మిగిలిన ధనమును జీవితపర్యంతమో దినియోగించుచున్నారు. ప్రీమియం రేట్లలో చాలమట్టుకు చొచ్చుటకే యథాతథముగా నున్నది. యుద్ధానంతరము కూడా హెచ్చు రేటెందజాలదు.

లైఫ్ అష్యూరెన్స్‌లో 37 నంబరుకు పైగా అనుభవము గల జనరల్ అష్యూరెన్స్ సొసైటి ప్రతియొక వ్యక్తి యొక్క అనుకూలతకు తగినట్లు సహాయముచేయు స్థితిలో నున్నది. మీ సమస్య ఏదైనను కానిండు. స్వల్పకాల పెట్టుబడి, వృద్ధాప్యములో రక్షణ, విద్య యొక్క విద్యాభ్యాసము, కుమార్తె వివాహము, ఏదైనను సరియే దానికి తగిన పాలిసీ మీకు అనుకూలముగా నున్నది. సొసైటియొక్క ఏ ఆఫీసునకైనను, లేదా ఏజంటు కైనను వ్రాసి తెలిసికొనుడు.

ఛేర్మన్: బి. యన్. బాలన్‌గారు.

ది జనరల్ అష్యూరెన్సు సొసైటి లిమిటెడ్
హెడ్ ఆఫీసు, అజ్మీర్
జాతీయపరమైనది — ఆస్తులు లక్షలు
ESTD 1906 THE GENERAL ASSURANCE SOCIETY LIMITED

మద్రాసు ఆఫీసు: 204 - 306, తంబుచెట్టివీధి. బెంగుళూరు సిటి ఆఫీసు: 111, గాంధినగర్. మరియు బెల్లారి, నిడిందాడు, నార్తు ఆర్కాటు, యింకను యిండియాలో యితర 19 స్థలములు.

శ్రీ రామబాణం అస్తమాక్యూర్

నుప్పైపూటలమందుతో సంవత్సరములకొలదిగావున్న క్షయరోగములైనను, సీతల, వర్షా, మంచు, యెండకాలములోవచ్చే శ్వాస, దగ్గు, ముక్కులో కీపవ సంబంధంగావచ్చే యే రుగ్మతలయినను—ఎలుక, ముంగిస, పందికొక్కు మొదలైనవాటి విషములవల్ల వచ్చే అన్నివిధములైన శ్వాసవ్యాధులను, క్షీణతను, ధాన్యపురుగుమ్ము, యితి ధూళి మొదలగు యేవిధమైన ధూళినిపీల్చిన వచ్చే అన్నివిధములైన శ్వాసరోగములను పూర్తిగా పరిహరించడానికి బాలురు మొదలు వృద్ధులవరకు—యేవిధమైన పథ్యములేకుండా సేవించి పూర్ణమైనసుఖ మనుభవింపవచ్చును. పదిపూటల మందు రు. 5–0–0

ఆర్. ఎం. ఏ. ముత్తు అండ్ కో,
నెం. 8, దక్షిణ మాసివీధి, మధుర. (S. I. R.)
డాబులు ఇంగ్లీషులోగాని, అరబములోగాని వ్రాయుడు.

నేషనల్ సేవింగ్స్ పక్షము

14 రోజులలో

రామన్న 14 సంవత్సరాలకు

జాగ్రత్త పడగలరు

డిసెంబరు 1వ తేదీ మొదలు డిసెంబరు 15 వ తేదీవరకు. ఇది సేవింగ్స్ పక్షము. ఈ 14 రోజులలో మీరు మీ భవిష్యత్తుకు పునాది వేసుకోవచ్చు—మీ వ్యాపారంకొరకు, మీ పిల్లలకొరకు, వారి చదువు, వివాహములు మొదలైన నానాటికొరకు పెట్టుబడులకు ఇవి నేటి ఉత్తమమార్గములు. మీ ధనమునకు సంపూర్ణ భద్రత ఉంటుంది. మంచి వడ్డీ వస్తుంది.

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్లు విక్రయిలోన్

నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్లు
5000 రూపాయలవరకు కొని, 3 సంవత్సరములవారీ లోపుగా మార్చుకోవచ్చు ప్రతి 10 రూ. లకు 12 సం. తర్వాత 15 రూ. లు వచ్చును అంటే నూటికి 4 1/6 రూ. వడ్డీ అన్నమాట.
ఆదాయపు పన్ను లేదు.
ప్రభుత్వ ఆస్తులుగల ఏజంట్లవద్దను, సేవింగ్స్ బ్యూరోలోను లేక, పోస్టాఫీసులలోను దొరుకును.

విక్రయ లోన్
ఎంత ధనమైన ఇట్టి కొనవచ్చు.
1957 లో తిరిగి యివ్వబడును
నూటికి రూ. 3 ల వడ్డీ.
అవసరమయితే ఎప్పుడు అమ్ముకోడానికియున్నది.
ఇంపీరియల్ బ్యాంకువారి ఏ బ్రాంచీపట్టిగాని, రిజర్వు బ్యాంకువద్దగాని, సబ్ పోస్టు ఆఫీసువద్దగాని సర్టిఫికేట్లు పెట్టి ధనము తీసుకోవచ్చును

కూడికకు ఇదే సమయము

ఇండియా ప్రభుత్వపు ఆర్థిక శాఖవారి ప్రకటన
(G AAA 1241)

కర్నూలు జిల్లా ఆహారసమస్య

వరిపంట హెచ్చుచేయు ప్రయత్నం

కర్నూలు, డిసెంబరు 3: ఆహార కమిటీ సమావేశం నిన్న జరిగింది. జిల్లా కలెక్టరు శ్రీ యు. శేషాద్రిరెడ్డిగారు అధ్యక్షత వహించారు. జిల్లా వ్యవసాయ శాఖాధికారి శ్రీ ఏ. గోపాలకృష్ణయ్యగారు నాట్ల విషయమై వివరముగా చెప్పారు.

కడప, కర్నూలు కౌలువత్తి సప్లయి 1,26 000 యకరాల భూమి వరిపంటకు ప్రత్యేకించారు. ఇప్పటికు 87000 ఎకరాలు మాత్రమే వరిసాగు అవుతూ ఉంది. జిల్లాలో ప్రజలు జొన్నలు కొర్రలు తింటున్నారు. వాటినే పండిస్తూ వరిపంట చేయలేదు. ఒక లక్షా ముప్పయిఆరువేల యకరాలన్నూ వరిపంట పండించడానికి కౌలసినంత అవకాశ ఉంది. అంత పంటా పండిస్తే ఇక్కడనుంచి ఇతరజిల్లాలకు బియ్యం ఎగుమతి చేయవచ్చును అని చెప్పి వరిపంటి సాటుపద్ధతిని గురించి సబోధకముగా ఉపన్యసించారు.

వ్యవసాయాధికారి చెప్పిన విషయాలు చాలా ముఖ్యము అయినవి కాబట్టి ఆ విషయాలు బాగా ఆలోచించి చర్చించటానికి వచ్చే నెలలో సమావేశం కావలసిందని కలక్టరుగారు చెప్పారు.

కోయిలకుంట్ల తాలూకాలో కావలసినన్ని జొన్నలు ఉన్నవి. కాబట్టి ఇతర ప్రాంతాలనుంచి జొన్నలు తెప్పించనవసరంలేదు. ప్రస్తుతం జొన్నలధర పుట్టి 1 కి రు 175 లు. ఇది రు 145 లకు మించకుండా చేయడానికి ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టరుగారు చెప్పారు.

వస్త్రధరకూడా బాగా ఆలోచించి నిర్ణయిస్తాము అని చెప్పినారు.

కర్నూలుజిల్లాకు బియ్యం కోటా 900 టన్నులకు తగ్గిపోయింది. ఇందులో 560 టన్నుల బియ్యం నంద్యాల కర్నూలుపట్టణాలకు రేషనింగ అమలులో ఉన్నందువల్ల కోటా నిర్ణయము అయింది. మిగతా బియ్యం ప్రజలకు చాలనే విషయము మీద చాలాసేపు చర్చ జరిగింది. ఈ సందర్భములో రావుబహదూర్ శ్రీ పి. శేషారెడ్డిగారు మాటలాడుతూ అనంతపురం మొదలయిన జిల్లాలకు బియ్యం కోటాలను అట్లాగే ఉంచి కర్నూలుజిల్లాకుమాత్రం తగ్గించడమువల్ల పల్లెటూళ్లకి బియ్యందొరకక యిబ్బందిపడుతూ అనేకమంది నంద్యాల, కర్నూలు పట్టణాలకు చేరుతున్నారు. ఈ పట్టణాలలో ఇద్దు అద్దెలకు దొరకక అనేక యిబ్బందులు కలుగుతున్నవని చెప్పినారు.

కలెక్టరుగారు సమాధానము చెపుతూ యీరిగ్గింపు 2 నెలల వరకేనని బియ్యమునకు బదులు గోధుమలు యిస్తున్నారు అని చెప్పినారు.

దర్శిప్రాంతాలలో బియ్యం ఇబ్బంది

దర్శి పొదిలితాలూకాలు పెట్టభూములు. పంట వర్షాధారంమీద ఆధారపడుతుంది. ఎక్కడయినా నీటివసతులు ఉంటే వాటికి మరమ్మతులులేవు. భూములన్నూ పారవంతములు అయినవి కావు. ఈ ప్రాంతాలలో పంట యెక్కువ పండిపోయి, కాబట్టి వర్తకులు కృష్ణా గుంటూరుజిల్లాలనుంచి బియ్యమూ, కర్నూలు ప్రాంతాలనుంచి మెట్ట ధాన్యాలనూ తెప్పిస్తూ ఉండేవారు. కంట్రోలులతో రవాణాసౌకర్యాలు పోయినవి. బియ్యం కోటా నిర్ణయం అయింది. ఆ కోటా చాలదు. ఈ మధ్య కోతల సమయంలో వానలు కురిసినందువల్ల కరకు లుతడిసి బూజుపట్టినవి. పరిగపైకు దెబ్బతినిపోయింది.

ఈ ప్రాంతాలకు కోటాబియ్యం బెజవాడపర్చేజింగ్ ఆఫీసరు ద్వారా సరఫరా అవుతూవుంది. గుర్లచేడు, గర్లబాము వగైరా గ్రామాలు బెజవాడకు సమీపములో ఉన్నవి. కాని దక్షిణాలకు నెల్లూరు, గుంటూరు జిల్లాలకు ప్రత్యేకంగా తెనాలిలో జి. పి. ఆఫీసు ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతాలు పర్‌ఫ్లన్ జిల్లాలో బే అనే కారణంతో కోటా ఇవ్వడం మానివేశారు. కోటాను భర్తీచేయడానికి నెలూరు కోటాను ఎక్కువపరిచారు. అయితే నెల్లూరు నుంచి తురిచేడు, దొనకొండ, గర్లబాడు ప్రాంతాలకు వాగెనులు యివ్వడంలేగు రెండుమాసాలనుంచి ఈ ప్రాంతాలలో బియ్యంగానీ ఇతర ధాన్యాలుగానీ లేవు. ప్రజలు ఇబ్బంది పడుతున్నారు అని తెలుస్తూఉంది.

రాష్ట్రంలో కలరా

నవంబరు 18 తేదికి మద్రాసు ఆరోగ్య శాఖవారు చేసిన ప్రకటన.

తూర్పుగోదావరి విశాఖపట్నములలో కలరాజాడ్యం కిందటి వారంకన్నా కొంత తగ్గుతూ ఉన్నప్పటికీ ఇంకా ఉండనే ఉంది. పడమటి గోదావరిజిల్లాలో ఎక్కడెక్కడ కలరా వ్యాపిస్తున్నట్లు తెలుస్తూఉంది. అవనంపురం జిల్లాలో ప్లేగు తగిలినట్లు తెలుస్తూఉంది.

చేనేత రాయబారులు

ప్రభుత్వ సభ్యునకు తెలిపిన కోరికలు

నిమ్మబ్రోలు, డిసెంబరు 4: చేనేత పారిశ్రామిక సంఘం తరఫున ఢిల్లీకి రాయబారం పంపిన ప్రతినిధులు కె. వెంకటరమణ కాంతారావు శ్రీ ప్రగడకోటయ్యగార్లు తిరిగి వచ్చినారు. వారు ఢిల్లీలో అఖిలభారత, సర్వ అక్కరు చేనేతకారులతో మున్నగు చిరముఖ్యాంశములు.

నూలుధర పత్తిధరను అనుసరించి ఉండవలెను మిల్లులకు నూలు రంగులు ప్రత్యేక రకములతో సరఫరా అవుతూ ఉన్నవి. అందువల్ల చేనేతవారు నష్టపడుతున్నారు

సన్ననూలుధర హెచ్చించారు. అపేరకం నూలుతో మిల్లులో తయారైన అయ్యే బట్టల ధరలు తగ్గించారు. ఈవిధంగా చేయడంనుంచి సన్ననూలు వస్త్రాల వ్యాపారం మిల్లుదార్ల చేతిలో పెట్టినట్లు అయిపోయింది.

డైస్-కెమికల్స్ (రంగులకు రసాయనాలకు) ధరలు నిగ్గయించారు. కాని అవి వాడుకొనేవారికి దొరకడంలేదు. ప్రభుత్వము చెన్నరాష్ట్ర చేనేత సహకార సంఘము లాంటి సంస్థలద్వారా పారిశ్రామికులకు అందేట్లు చేయవలెను.

సిలోనుకు గడ్డల ఎగుమతి లైసెన్సు ఏ కొద్దిమందికో ఇచ్చారు. అందువల్ల చేనేతవారు అలైసెన్సుదారులకే అమ్మకోవలసి వస్తూఉంది. కాబట్టి సిలోను ఎగుమతి లైసెన్సు చేనేత ఉత్పత్తివార్లు కోరిన వారికల్లా ఇవ్వవలెను. మద్రాసు రాష్ట్రంలో ఉత్పత్తిఅయ్యే సన్ననూలు రాష్ట్రానికి చాలడంలేదు. కాబట్టి బొంబాయి నుంచి 2 వేల బేళ్ల సన్ననూలును మద్రాసుకు సరఫరా అయ్యేట్టు చేయవలెను. రవాణా సౌకర్యాలు లేకపోయినందువల్ల నూలు సరఫరా కావడంలేదు. నేసినవస్త్రాలు మార్కెట్టుకు పోవడమున్నూ లేదు. చేనేత వస్త్రాలకు తగిన రవాణా సౌకర్యాలు ఉండేట్లు చేయవలెను. ఫార్టుసెడింగ్ కమిటిలో చేనేతపారిశ్రామికులకు ఉండవలసిన హక్కులనగూడా వివరించినారు. ప్రభుత్వసభ్యులు సర్. అనిజల్ హక్‌గారున్నూ కార్యదర్శి సర్ అర్బుతు హైదరీగారున్నూ ఆతా శ్రద్ధతోవిని ఆలోచిస్తాము అని రాయబారులతో చెప్పినారు.

చేనేతకు నూలులేదు

జమ్మలమడుగు తాలూకాలోని పరిస్థితులు

జమ్మలమడుగు, డిసెంబరు 3: నూలు కొరత లేకుండా చేయడానికి అనేక రూపాలు ఎక్స్‌ఫయిల్ కమీషనరుగారు చేశారు. వాటిని అమలుపరిచినారు. కాని ప్రయోజనం లేకుండా ఉంది. జమ్మలమడుగు తాలూకా విషయంలో ఈ కింది అంకెలు గమనించవలెను.

	నెం. 40 నూలు	నెం. 60 నూలు
ఆగస్టు నెలలో	54 బేళ్లు	పూజ్యం.
సెప్టెంబరు	87 ,,	3 బేళ్లు.
అక్టోబరు	115 ,,	పూజ్యం.
నవంబరు	50 ,,	16 బేళ్లు.

ఈ ప్రకారం సరఫరా అయింది. తాలూకాలో మొత్తము 10,000 మగ్గాలు ఉన్నవి. ఎక్కువగా 40-60 నెంబర్లు వాడుతారు. అగమము ఈ తాలూకాకు నలభయ్యో నెంబరు నూలు బేళ్లు 50 నీ మాసానికి ఉంచేనే చేనేత పారిశ్రామికులకు పనిఉంటుంది.

* * *

చిత్తూరు జిల్లాకు నూలు సరిగా సరఫరా కాకపోవడంనుంచి 15000 మగ్గాలకు పని లేకుండా పోయింది. ఈ జిల్లాకు 150 బేళ్లకు పయిన సరఫరా కావలసి ఉంటే 500 బేళ్లు మాత్రం సరఫరా అయినవి. ఈ విషయం ప్రభుత్వంవారికి తంతివార్తల మూలంగా తెలియజేస్తూన్నారు.

* * *

హోసపేట చేనేత సహకారసంఘం వారికి ఈ సంవత్సరం రు. 8333-10-0 లు నికరలాభం వచ్చింది అంటూ లాభపంచు రూపాయలు డైరెక్టర్లకు ఆనరోంయం యివ్వవలసిందిగా అధికారులు ప్రకటించారు. ఈ మొత్తము తాము తీసుకోకుండా చేనేతకారపాములకు వీరవిద్యార్థుల విద్యాధికి డైరెక్టరులు ఇవ్వదలచేసారు. ఇంకా కొంతమంది సభ్యులు తాము ఆ నిధికి సాయము చేయడానికి సిద్ధం అయినారు. మొత్తం రు 1021 లు వీరవిద్యార్థులనిధికి పోగు అయింది.

* * *

చింతలపూడి (ఏలూరు ఇలాకా) తాలూకా యువజన కాంగ్రెసు కార్యకర్త సమావేశం నవంబరు 30 వ తేదీ సమావేశం అయి నిర్మాణ కార్యక్రమము అమలు జరపడానికిన్ని తాలూకా యువజనమహాసభలు డిసెంబరు ఆఖరు వారంలో జరపడానికిన్ని నిశ్చయించారు.

ఒంగోలు తాలూకాలో మలేరియా బాధ

సత్వర వైద్య సహాయావశ్యకత

ఒంగోలు, డిసెంబరు 3: ఒంగోలు తాలూకా కొత్తపట్నం ప్రాంతం సముద్ర తీరం. ప్రజలకు జీవనాధారం గంగిపట; కూలరాయలు పండించడమున్నూ. ఇందుకు రోజుకు 16 గం అయినా పనిచేస్తే ఫలిస్తుంది. కిందటి సంవత్సరం అమ్మోనియా సల్ఫేటు సరిగా దొరకనందువల్ల పంటలు పోయినవి. ఈసంవత్సరం మలేరియా జ్వరాలు తగులుకొన్నవి. ప్రతి ఇంట్లోనూ ఇంటిల్లిపాదీ మంచాలపట్టారు. మే నెలలో ఒంగోలులో మలేరియా కమిటీ సర్వడి రోగులకు మందులు బిళ్ళలు పంచిపెట్టింది.

ఇప్పుడు మలేరియా ముమ్మరంగా వ్యాపిస్తూంది. ఇంతకరకూ పాడ్తిమోటుపుల, గుండమల, కొత్తపట్నం గ్రామాలలో మలేరియాతో బాధపడుతున్న 515 ఇండ్లలో లెక్కలు తీసినారు. ఈ ఇండ్లలో 2641 మంది మలేరియాతో బాధపడుతున్నట్లు తేలింది. అన్ని ఇండ్లలెక్కలూ తియారయితే ఈ అంకె ఎంత అవుతుందో ఇంతే కాకుండా స్ప్లీన్ వ్యాధితోనూ నంజు వ్యాధితోనూ ఈ ప్రాంతాలవారు మహా బాధపడుతున్నారు.

వెంటనే ఈ వ్యాధులను నివారించక పోయేట్లయితే తాలూకా అంతటా వ్యాపించవచ్చును.

చిల్లరవస్త్రవ్యాపారులు

చీరాలవారి సలహా

చీరాల చిల్లర వస్త్ర వ్యాపారస్తుల సంఘంవారు పంపించిన తంతివార్త—

ఈ మాసమధ్యంలో బొంబాయి పట్టణంలో టెక్స్‌టయిల్ కంట్రోల్ బోర్డువారి మీటింగు జరుగుతుంది. వస్త్రాల వ్యాపారస్తులను ఎ. బి. సి. తరగతులుగా విభజించే విషయం ఆలోచిస్తారు. ఎంతెంత లాభాలు వేసుకోవలసిందీ నిర్ణయిస్తారు. కాబట్టి ఆంధ్రదేశంలోఉన్న చిల్లరవస్త్ర వ్యాపారస్తులు అందరున్నూ వారి వారి అభిప్రాయాలను ఈనెల 10 వ తేదీలోపల బొంబాయి టెక్స్‌టయిల్ బోర్డువారికి తెలియజేయవలసింది.

పా॥ కృష్ణాఆంధ్రమహాసభ

బెజవాడ, డిసెంబర్ 3: పశ్చిమకృష్ణా జిల్లా ఆంధ్రమహాసభ కార్యవర్గం త్రికాకరపత్రి భావనారాయణగారి అధ్యక్షతను నిన్నటిదినం సమావేశం అయింది. పశ్చిమ కృష్ణాజిల్లా ద్వితీయాంధ్రమహాసభ నూజివీడులో 1945 జనవరి మాసంలో చేయవలెను అనీ, అందుకు గంపలగూడెం కుమారరాజా శ్రీ కోటగిరి వెంకటకృష్ణారావు బహదూర్ వారినిఅధ్యక్షులుగా ఎన్నుకోవలెను అనీ, చాట్రాయి బూరుగుపూడెములలో మొఖాసాదార్ల బాధలకల 200 కుటుంబాలవారు అన్యమత స్వీకరణానికి సిద్ధముకాగా వారిని సమాధానపరిచి మొఖాసాదార్లకూ, ఆ కుటుంబాలవారికీ సమరసభావం కలిగించిన ఉయ్యూరు కుమారరాజావారిని అభినందిస్తూ తీర్మానములు చేయడము అయినది.

* * *

హరపనహల్లి (బళ్లారి ఇలాకా) గ్రామంలో ప్రభుత్వంవారు ఒక సాంకేతిక పాఠశాల పెట్టారు. ఆ పాఠశాలలో రకరకాల పాత్రలను మట్టితో చేసి పైన ఒకరకము అయిన కళాయి వేయడం నేర్పుతున్నారు. అనేక రంగులు-అందమయిన చిత్రపు పని ఆ పాత్రలమీదికి వచ్చేట్టు చేస్తున్నారు. ఈ పని నేర్చుకొనే విద్యార్థులకు నెలకు ఇరవై అయిదు రూపాయలు స్టయిపెండ్ గవర్నమెంటువారు ఇస్తూ ఉన్నారు. ఆ పాత్రలన్నీ చూడడానికి పింగాణివాటి మాదిరిగా ఉంటవి. పింగాణి వాటికి ఏ మాత్రమున్నూ తీసిపోవు.

* * *

పలోసపేట్లలో శ్రీ భోపాల రామస్వామార్డు శాలాయణప్ప అక్రమ ప్రవర్తనవల్ల వస్త్రముల అమ్మకాలు యిసెన్సును 1944 డిసెంబరు ఆఖరువరకూ రద్దుచేసినట్లు మద్రాసు టెక్స్‌టయిల్ కమీషనరు తెలియజేస్తున్నాడు.

మదరాసు రేడియో

డిసెంబరు 7 గురువారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 2-10 అందుకూరి యజ్ఞనారాయణశాస్త్రి (ఫిడేలు) సు॥ 1-0 సా॥ 5-30 కాటమాను పుష్పవతిపేరి. మ॥ 2-30; కే. మల్లికార్జునరావు. మ॥ 3-0 హైస్కూలు పిల్లలకై తెలుగులో ప్రసారం సా॥ 6.50 రా॥ 10-0 కొన్నల్యారామకృష్ణారెడ్డి (వీణ) 7-15 రా॥ 8-30 సావిత్రి శ్రీనివాసన్ రా॥ 8-0నరబడి (తెలుగు నాటక.)

మదరాసు 2. ఉ॥ 7-40; మ॥ 2-5 తెలుగులో వార్తలు సా॥ 7-0 జపాను విప్లోహపర్య తెలుగు ప్రసంగం 7-15 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

* * *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5.0 టి. కే. నటరాజ భాగవతరు సా॥ 6-0 మధుర ఏ. సుందరం. రా॥ 8-15 పాంసపి కే. సావిత్రిలక్ష్మీకాంత్ (గోయివాద్యం) రా॥ 10-0 రికార్డులు.

ముద్దులొలుకు ముఖారవిందము

మీరు యెన్నడును ఇదివరకూ లేని గొప్ప ఆస్తి, ముద్దులొలుకు ముఖారవిందము.

వేపనూనెతో చేయబడిన మార్గోసబ్బు ఒక్కటే విదేశీ సబ్బు. వేపనూనె చర్మమునకు అమూల్యమైన తైలమని చర్మ నిపుణుల ఉద్దేశము.

ప్రతిరోజు మార్గోసబ్బునకు వాడి మీ ముఖలావణ్యమును కాపాడుకొనుడు.

మార్గో సబ్బు
టాయిలెట్ & మెడిసనల్
కలకత్తా కెమికల్

కంట్రోల్సు ఉంటే...

ఉత్పత్తిదారుకు సరసమైన గిరవచ్చును, వ్యాపారస్థునికి న్యాయమైన లాభాలు వచ్చును, మీకు సరియైన ధరలకు వస్తువులు దొరుకును.

డ్రగ్స్ కంట్రోలు ఆర్డరుకు (మందుల కంట్రోలు ఉత్తరువుకు) ఇది సారాంశము. దీనిని జాగ్రత్తగా చదివి, మీరు డబ్బు మిగుల్చుకోండి.

1. విదేశాలనుండి దిగుమతియైనవీ ఇండియాలోనే తయారైనవీ ఐన మందులు 1700లకు ప్రత్యేక వెలలు నిర్ణయింపబడినవి. ఆయుర్వేద, యూనానీ మందులకు సూత్రం ఇట్టి నిర్ణయంజరగలేదు. స్వైనెను (కొయినా) రకాల ఖరీదులు వాటి పంపకము కూడా వేరే స్కీము ప్రకారం కంట్రోలు చేయబడుచున్నది. ఢిల్లీలోని సివిల్ లైనులో ఉన్న ప్రచురణల మేనేజరుపద్దనుండేగాని ప్రభుత్వ ప్రచురణలు అమ్మడానికి అధికార మియబడిన ఏ యేజెంటుపద్దనుండిగాని, 9 అణాల వెలకు మీకు లేపాల ఖర్చు లక్కర లేకుండా, అకారాది సూచికలో కూడిన మందుల పేర్లు వాటి నిర్ణీత వెలలు గల సంపూర్ణమైన జాబితా కొనుగలరు. ఈ మందుల పట్టికలో చేర్చబడని ఏ మందుకైనా మీకు ఛార్జీ ఎక్కువ చేయబడినట్లు తోచినయెడల, అధికార్లకు రిపోర్టుచేయండి. కంట్రోల్సు ఉత్తర్వులోని దరతులు ననుసరించి అందుపై చర్య జరుపబడును.

2. మందుల వ్యాపారస్థులందరూ లైసెన్సు పొందియుండవలెను. ఈప్రకటన దినము కనపరచబడిన సమస్తము, కంట్రోలు ధరల జాబితాను ప్రాముఖ్యంగా కనపడేటట్లు స్థలములో ప్రదర్శింపవలెను. స్టాకులో ఉన్న మందులను కంట్రోలు ధరలకు అమ్మకపోయినా, అడిగితే నగదు రసీదు ఇవ్వక పోయినా, అట్టి వర్తకులకు ఆసేరాలకు జరిమాన విధింపబడవచ్చును. ఖయిదుకు చెయ్యవచ్చును, లైసెన్సు రద్దు చేయవచ్చును, స్టాకులో ఉన్న మందులను ప్రభుత్వం నశపరుచుకోవచ్చును.

3. మందులను అత్యధికంగా స్టాకులు ఉంచుకోవడము నేరమగును. కొండలపై ప్రదేశాలు కొన్నిట్లో నూటికి 5 చొప్పున ఎక్స్‌ట్రా (అదనపు) ఛార్జి చెయ్యవచ్చును. ఆర్డరాయి పన్ను గాని, టెర్మినల్ పన్ను గాని ఉంటే ఎక్స్‌ట్రా ఛార్జి చెయ్యవచ్చును. కాని, ఈ ఎక్స్‌ట్రా ఛార్జీలు రిజిస్టరు రసీదుల్లో వేరే వ్రాసి చూపించవలసియుండును.

కంట్రోలు చెలల జాబితాలోనే ఆయా ప్రదేశాల లైసెన్సింగ్ అధికారి ఎవరో తెలుపబడియుండును. వ్యాపారస్థులపై కంప్లెయింట్లుంటే అవి ఈ అధికారి చేర వ్రాయవలెను. ఈ ఉత్తర్వు అమలు జరపడం గురించి మొదటినుండి ప్రభుత్వంవారికి సలహా యిచ్చినవారిలో, వైద్యవృత్తిలోని ప్రతినిధులు, దిగుమతులు చేసేవారు, ఉత్పత్తిదార్లు, వ్యాపారస్థులు గల డ్రగ్స్‌కంట్రోలు అడ్వయిజరీ కమిటి (మందుల కంట్రోలు సలహాసంఘము) ఉండెను. అంటే, ప్రభుత్వంవారు చాలావరకు మందులవ్యాపారవృత్తి గలవారి బలోచన ప్రకారమే నడిచినారు.

మందులు కొనేముందు, కంట్రోలు ధరల జాబితాను చూడగోరండి. కంట్రోలు ధరలకంటే హెచ్చు డబ్బు ఇవ్వకండి.
న్యాయమైన కంప్లెయింట్లు దాఖలు చేయడానికి సంకోచింపకండి. బీరువు, మంచాలు హెచ్చు స్టాకులు చేర్చి దాచుకోకండి.

యదార్థ విషయాలు తెలుసుకోండి మోసాలకు లోనుకాకండి.

న్యూఢిల్లీలోని ఇండస్ట్రీస్ & సివిల్ సప్లయిస్ శాఖవారే ప్రకటించబడినది.

AAA 1211 TG



ఈ ఇద్దరు బిడ్డలకును దాని శ్రేష్టమైన గుణము తెలియును

ఉడ్‌వర్డ్స్ గ్రైప్‌వాటర్ బిడ్డలను రక్షించుచున్నది

WOODWARD'S GRIPE WATER
keeps baby well

"రోగములతో పోరాడు" గుర్తుగలదే అసలైన వుడ్‌వర్డ్స్ గ్రైప్‌వాటర్. కాబట్టి తమ బిడ్డల క్షేమంకోరు తల్లులు దీనిని బాగా గమనించవలెను.

I.WW109-117 TEL W: WOODWARD LTD. LONDON, ENGLAND.

మీ అదృష్టం ?

మీకు ఘటిల్లే శుభాశుభములను అవి రానున్న సమయమునకంటే ముందే తెలుసుకోవలెనంటే నేడే మీ అడ్రసు, ఒక పువ్వుపేరూ వ్రాసిపంపండి. మీకు రానున్న సంవత్సరములో గలిగే లాభ నష్టాలు, ఏ వ్యాపారంలో లాభమవుతుంది, రూపాయలు ఎట్లా దొరుకుతవి, నౌకరీలో అభివృద్ధి, సతీసుతుల సౌఖ్యమూ, ఆరోగ్యం, వ్యాధి, దూరప్రయాణం, వ్యాజ్యం లేక పరీక్షలో సాఫల్యమూ, పెండ్లిగిండ్లి, కోర్టు వ్యవహారములు, మీ జీవితములో ఉన్నతపదవి, పెండలసమయములను వ్రాసిపంపగలము: మాకు ఉత్తరము వ్రాయువారికి పూర్తివివరములు వ్రాసి, V. P. P. ద్వారా పంపుదును; V. P. P. చార్జి రూ. 1-4-0. పోస్టేజి ప్రత్యేకము. వివరములకు:— 4 (2-91)

SAT NARAIN JOTISH ASHRAM, (A. P .M.) Jullunder City

మంచి కాంతి! నాణ్యమైన రకం!! చౌక ధరలు!!!

ఇండియన్ "స్టార్లో" వజ్రములు

(రిజిష్టర్డు)

అన్ని సైజులలో తగ్గింపులేదు.	¼. 1. ½ & ¾	సైజు 100	స్టోనులకు	రు. 25/-
	2¼. 3. 4 & 5	.. 100	..	.. 17/-
	6. 7. 8. 9 & 10	.. 100	..	.. 15/-
	11 to 20	.. 100	..	.. 14/-

ఎస్. జే. సుబ్రహ్మణ్యశెట్టి,

జాయలర్, :: తిరుమనాపల్లి.



The Long Coat

ఆ పొడుగాటి పెద్దకోటును తొడిగి అందమైన నుడ్డ కావలెను. దానిని ధరించువారిద్దరికు తగినట్టుగా నుడ్డ వుండవలెను. కోహినూరువారి "182" సిల్కు డక్, "హూప్" లాంగ్‌క్లాత్ "ఫ్రూప్" లాంగ్ క్లాత్ పురుషులకు శోభలనిచ్చు దుస్తులకు సరిగా అర్హతకువచ్చును. కోహినూర్ పంచాంగములలో కట్టిన పొడుగాటి కోట్లు చూచితిరి మన్నను.

Kohinoor

Enquiries to :—

V. S. APTE & SONS Mulji Jetha Market BOMBAY 2

32

స్థానిక సంస్థలకు హెచ్చు స్వేచ్ఛ కావాలి

మదరాసు కొత్తమేయరు వాంఛ

చెన్నపురి, డిశెంబరు 5: "నా విజయం కాంగ్రెసు విజయం. కాంగ్రెసు విజయం స్వరాజ్యపోరాటంలో ఒక విజయం పరి యిప్రభుత్వం పుష్కలతకాంక్షించు దేశంలో నిజమైన వాణిజ్యం, వ్యాపారం, పరిశ్రమ వుండనేరవు. అందువల్ల ప్రభువారి కంతి శాంతిరక్షగల మనగాంధిమహాత్ముని ఆజ్ఞ శిరసావహించాలి." అని మద్రాసు కొత్తమేయరు శ్రీ ఎం. రాధాకృష్ణపిళ్లెగారు నిన్నసాయంత్రం ఆంధ్ర వాణిజ్యసంఘంవారు వారి గౌరవార్థం ఇచ్చిన విందులో మాట్లాడుతూ చెప్పారు. డా॥ నియంతుల్లాగారు అస్వస్థతవల్ల రాలేకపోయారు.

అధ్యక్షుడు శేషాచలంశెట్టిగారు స్వాగతవచనాలు చెబుతూ భారతదేశంలో చిన్నపట్టణం చిరకాలంగా వాణిజ్యానికి వాసికెక్కిందనీ, కాని ఏకాజాలవల్లనో బొంబై, కలకత్తా పట్నాలు మద్రాసును మించిపోయినాయనీ, మద్రాసు పూర్వవైభవాన్ని ఇనుమడింపజేయాలని మదరాసు వాణిజ్యవ్యాపారాల వైకిచేర్చే బాధ్యత పురపాలకులపై వున్నదన్నారు.

కార్యదర్శి తిరుమలశెట్టిగారు ఆంధ్రవాణిజ్య సంఘానికి స్వస్థిగా సాధించగలిగామనీ, ఇక గృహప్రవేశమే తరువాయనీ, కార్పొరేషను ఏమైనా చెయ్యగలగా లేదు అమ్మకాలపన్ను, వినోదపన్ను మున్నగు పన్నులలో కార్పొరేషనుకు న్యాయమైన భాగాన్ని ప్రభుత్వంవారు ముట్టజెప్పాలన్నారు.

మేయరుగారు సన్మానానికి సమాధానమిస్తూ కలకత్తాలో జరిగిన మేయర్లసభకు తాము హాజరవటం చాలా ప్రయోజనకరి అయిందన్నారు. మద్రాసుకు కలకత్తా విస్తీర్ణంలోనూ జనాభాలోనూ పన్నుల ఆదాయంలోనూ నాట్లు రెట్లు వున్నది. కార్పొరేషనుకు కలిగిన ఆదాయం వుంటేనేగాని పట్నానికేమీ చెయ్యలేము. శాహిరీపన్ను, అడంపు సంతకాలు మున్నగు పన్నులు కార్పొరేషను విధించాలి. అమ్మకాలపన్నులో కొంతమొత్తం ప్రభుత్వం ఇవ్వాలి. ఎలెక్ట్రికు కంపెనీ ఇతరుల చేతుల్లో వుండి ట్రాంవేకంపెనీవలెను మాకిచ్చి లాభంలేదు. కార్పొరేషను నిజమైన స్థానిక పరిపాలనాసంస్థ గావాలంటే ఇప్పటికన్న హెచ్చు స్వేచ్ఛ వుండాలి. ప్రభుత్వంవారు తెల్గాలి.

కార్పొరేషను లన్నిటికి సంబంధించి ఒకే శాసనం రావాలి మనస్థితి ఇల్లా వున్నంతకాలం మీ వ్యాపారం బాగుపడదు. యుద్ధానంతరం బ్రిటను అమెరికాలు తమ వస్తువులను మనపై గుప్పెయ్యవచ్చు. అందువల్ల మనకు రాజకీయ అధికారం రావటమే శ్రీరామరక్ష. నేను అది చేస్తాను, ఇది చేస్తాను అని శక్తికిమించిన మాటలు చెప్పను. కాని, నా పుర్యోగము ఆఖరైనప్పుడు మీరు నాయందు వుంచిన విశ్వాసాన్ని సార్థకం చెయ్యగలననీ, మీ దయకు పాత్రుడను కాగలననీ ఆశిస్తున్నాను.

కొత్త డెప్టీ మేయరు దేవశిఖామణిగారు, పాత డెప్టీ మేయరు భావ్యంశెట్టిగారు యుక్తంగా సమాధానం చెప్పినయిదట శ్రీ ఎస్. వెంకటరంగం శెట్టిగారు ఆభివదనాలు చెప్పారు.

ఐరిష్‌రిపబ్లికన్ సైన్య పునర్నిర్మాణం?

లండన్, డిశెంబరు 3: ఇదివరలో బహిష్కరింపబడిన ఐరిష్ రిపబ్లికన్ సైన్యాన్ని పునర్నిర్మించడానికి ఐర్లాండులో కొత్త ప్రయత్నాలు జరుగుతున్నవనీ డీవిలరా అవి కొనసాగకుండా స్థిరసంకల్పంతో పనిచేస్తున్నాడనీ డెయిలీ మెయిల్ విలేఖరి వ్రాస్తున్నాడు. ఐరిష్ రిపబ్లికన్ సైన్య నాయకులను పట్టుకోడానికి ఐరిష్ సివిక్ గార్డువారు విశ్వప్రయత్నం చేస్తున్నది.

ఇరాక్ పార్లమెంటు

బాగ్దాద్, డిశెంబరు 3: ఇరాక్ కిజెటో పార్లమెంటు సమావేశాన్ని నేడు ప్రారంభించాడు. సెనెటుకు షేక్ శాలీ బషా మూసాను, కిందిశాసనసభకు షేక్ రిజా సాహెబీని అధ్యక్షులుగా ఎన్నుకున్నారు.

ఇరాక్ బ్రిటనల మైత్రిని గురించి కిజెటు ప్రసంగించాడు.

అభ్రకం ఉత్పత్తి

పాట్నా, డిసెంబరు 3: అభ్రకం ఉత్పత్తినిగురించి విచారించటానికని ఉన్న సంఘంవారు ప్రకటన జారీచేశారు. అభ్రకపు పరిశ్రమకు సంబంధించినవారూ సంస్థలూ సంఘంవారికి వ్రాయవచ్చును.

నవంబరులో సంఘంవారు సమావేశమై విచారణ ఎలా జరపాలో యోచించారు. ఈ నెలలో బీహారు, జనవరిలో రాజపుటానా, ఫిబ్రవరిలో చెన్నరాజధానిలోనూ.

చైనా ప్రభుత్వంలో మార్పులు

1 వ పేజీ తరువాయి

సరఫరాలు చేర్చే మిత్రవిమానాలు ఏ ఆశ్రయంవద్ద దిగుతున్నవో ఆ ఆశ్రయం పైనే జపాను విమానాలు ఇక దబ్బతీయడానికి పీలుకలుగుతుంది. చైనా బ్లాకేడ్ చిముక్తికై ఇప్పటికి రెండు సంవత్సరాల నుంచీ జరుగుతున్న కృషి అంతా వట్టిపాలై పోవచ్చు.

ఐతే, కొద్ది ఆశకూడా లేకపోలేదు. జపాన్ సేనలను ప్రతిఘటి చడంలో చుంకింగ్ ప్రభుత్వమూ, కమ్యూనిస్టు వర్గాలూ సఖ్యతపడే సూచనలు కనిపిస్తున్నవి. చైనా ఏకమై స్థిరసంకల్పంతో ప్రతిఘటన సాగించేపక్షంలో, జపానువారు ఆడియాసతో సాగిస్తున్న వ్యూహం నెరవేరకుండ దనకోడానికి వీలేదు"

ఆధిక సరఫరాలు

బర్మారోడ్డు ఇంజనీర్లకు హిమాలయ పర్వతాలపైగా ఆర్టోబరునెలలో అరికు పూర్వ కంటే సరఫరాలు నాల్గురెట్లు ఎక్కువగా అందినవని చుంకింగ్‌లోని అమెరికన్ వైమానికశాఖ కార్యాలయం ప్రకటిస్తున్నది. గడచిన మూడునెలలలో బర్మారోడ్డుపై పనిచేస్తున్న కార్మికబలం కూడా మూడురెట్లు పెంగిందది.

మదరాసు ధరలు

మదరాసు, డిసెంబరు 5

వేరుశెనగ: (531 పౌ॥ బా॥ 1 కి ఎక్సు కోస్తా గిడ్డంగుది) క్రొత్తరకం మెషిన్‌పప్పు డిసెంబరు 63-0-0 64-0-0 వేరుశెనగ మానె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంది) 1 కి చెక్కురకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ పేల్చిన క్రుతోనహా 164-0-0 165-0-0 టెంకాయనూనె 38 పౌను గల డబ్బా 1 కి 20-10-9 కొబ్బరి కాయలు (పిలోనురకం) 1100 కి 130-0-0. 150-0-0: రెండోరకం కొరడాచేరి 95-0-0. 105-0-0: ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుపెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులగంది 11 వ రకం 170-0 0

పత్తి: కాన్పురు 51-0-9 52-0-9 బంగారు, వెండి: నవరసు 1 కి (విల్లరరర) 45-8-0 పెట్లాంగారు తులం 65-0-0. పీవెండి తులము 100 కి (రెడి) 122-8-0 తులం వెండి 1 కి 1-4-6.

పేల్చుటాకు, ప్రత్యేకం

లోహపు మార్కెటు: ఇనుము రమ్మిపీలలు 5" రు. 0-6 6 టు 0-7-0 2" నుండి 3" పౌను 1 కి 0-6-6 టు 0-7-0 3" నుండి 6" పౌను 0-6-6 టు 0-7-0 ఇనుము కొయ్యమర పీలలు పిరింగు 1 కి 1-0-0 టు చేతిపంపులు నెం. 2 స్టాకులేదు ఇంగ్లీషుచేతిపంపులు ఇండియను రకము 25-0-0: గొట్టనూతుల పంపులు 1¼" 1½" 8 నుండి 12-0-0 కుళాయిల ఇత్తడి మూతలు ¾" 2-0-0 కుళాయిల ఇత్తడిమూతలు ¾" 2-8-0 యం. యస్. ఉక్కు చదరపు పట్టెలు 16-12-0 17-0-0 ఎం. ఎస్. రౌండు రేకులు రు. ¼" 22 8-0 కి" నుండి 20-0-0 ½" రు. 17-8-0 గాల్వనైజుపిట్లు 26 బి. డబ్ల్యు. జి. 24-8-0 24 బి. డబ్ల్యు. జి. 23-8-0 22 బి. డబ్ల్యు. జి. 23-8-0 మలాము తీగెలు 16 నుండి 20 వరకు బి. డబ్ల్యు. జి. 150-0-0 200-0-0 1 పౌను. యం. యస్. అర్ధ గడియములు మరలు 1 పౌ కి" 1-0-0. ⅛" పైగ 0-8-0 0-12-0: ఇత్తడి. గుండ్రపిన్ కర్రిలు ¾" నుండి ¾" 2-8-0 యస్. బి. ¼" పైగా 2-8-0.

లండన్ వెండి మార్కెటు

లండన్, డిసెంబరు 4:

వెండి వ్యాపారం మందంగా నుంటూ అతి స్వల్ప వ్యాపారం జరిగెను.	నిన్నటి ధర	నేటి ధర
హాజరు	23⅛	23⅛
వాయిదా	23⅛	23⅛

బంగారు

మన్నిరమైన బంగారుకడ్డీలు పౌను 1-కి		
హాజరు	పా. 8-8-0	పా. 8-8-0

లండన్ వేరుశెనగ మార్కెటు

లండన్, డిసెంబరు 4:

	నిన్నటిధర	నేటి ధర
వేరుశెనగలు కొలంబోమండల్ పప్పు – ఇండియా		
తూర్పుకోస్తా నవరసు ఉన్న 1 కి నామము		
	పా. 30-7-6	పా. 30-7-6
దిల్లీ పశ్చిమకోస్తా నవరసు ఉన్న 1 కి నామము		
	పా. 30-7-6	పా. 30-7-6

న్యూయార్కు దూదిమార్కెటు

న్యూయార్కు, డిసెంబరు 4

న్యూయార్కు దూది: డిసెంబరు 21.62 / 21.62 జనవరి 21.60 / 21.60 మార్చి 21.75 / 21.76 మే 21.72 / 21.73 జూలై 21.55 / 21.55 అక్టోబరు 20.81 / 20.83 డిసెంబరు 20.72 / 20.77 జనవరి 20.68 / 20.68 మార్చి 20.61 / 20.65.

మిడ్లింగ్ హాజరు	22.16
డిసెంబరు (గరిష్టధర)	21.69
(కనిష్టధర)	21.62

డిసెంబరు వాయిదా ధరలు

నేటిప్రారంభం వెం	21 75
నిన్న ..	21.70
నేటి ముగింపు వెం	21.75
నిన్న ..	21.74

డిసెంబరు 5 : బొంబాయి ధరలు :

	నిన్నసాయంత్రం	నేటిమధ్యాహ్నం
జరిలా దూది మార్చి	423-12	428-12
.. మే	428-4	435-8
వెండి హాజరు	118 12	119 8
.. నెలిమెంటుబడువాడా	118-7	118-8
బంగారు హాజరు	63-13	64-8
.. నెలిమెంటుబడువాడా	63-12	64-4
నవరసు	45 0	45-4

Edited, Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, No 7 Thambu Chetty Street, G. T, Madras.

బ్రిటానియా డైమండ్ కంపెనీ
రంగూన్ కమలములు తయారుచేయువారు
తిరుచినాపల్లి.
దరలజాబితా ఉచితం.
దోసువర్తకులకు ధారాళమైన కమీషను.

ఉచితము

1945 డయరీ క్యాలెండరు, మూ మెట్రో న్యూగోల్డు ఆభరణములను వ్యాప్తిపరచుటకుగాను, 1945 సంవత్సరపు డయరీ క్యాలెండరు ఉచితముగా నిచ్చుటకు నిశ్చయించినాము. నేడే ఆభరణములు కొనిపిల్చుడు డయరీ క్యాలెండర్లను వ్రాయుడు.

Crystal Commercial Co.,
K C. Amritsar.

చిన్న రహస్యము

టాంకో కోకోనట్ హెయిర్ ఆయిల్ వాడుటవలన శిరోజములకు మంచి పటుత్వ మేర్పడును. వారాని కొకసారి టాంకో కోకోనట్ ఆయిల్ పాంపూ చేసినయెడల శిరోజములను పరిశుభ్రముగానుంచి వాటి సహజసౌందర్యాన్ని ఇనుమడింపచేయగలదు.

టాంకో సేల్స్ డిపార్టుమెంటు, మదరాసు — సికింద్రాబాదు.

ఉల్లాసముగల పిల్లలు కుటుంబమున కానందము. లివర్ & స్పీను న్యూరిథి నుండి లివరెట్సుతో కాపాడుడు.

లివరెట్సుకంపెనీ



మీ కుమారుడు.....

భారత వైమానిక దళంలో ఒక పైలటుగా వుండగలడు.

అతడు తన యూనిఫారం మీద ఐ. ఎ. ఎఫ్. యొక్క "వింగ్సు" బిళ్లను ధరించి, మీ కుటుంబానికి యెంత గౌరవం తెస్తాడో ఆలోచించండి. వందలకొలది భారత యువకులు యిదివరకే ఐ. ఎ. ఎఫ్. లో చేరి పనిచేస్తూ గౌరవనీయంగా, చాల ధనము సంపాదిస్తున్నారు. వీరు యిపుడు హిందూదేశాన్ని రక్షించటానికి తోడ్పడటమే కాకుండ, యుద్ధానంతరము పౌరసంబంధమైన విమానయానంలో లాభదాయకమగు జీవితానికి మంచి పునాది వేసుకుంటున్నారు. మీ కుమారుడు గూడ ఒక పౌరుషమైన ఉద్యోగము చేయనింపు. అతడు ఐ. ఎ. ఎఫ్. లో విమానమునందు పనిచేయుటకు అతన్ని దీవించి, ప్రోత్సహించి పంపండి.

అర్హతలు: సాధారణముగా హెచ్చు ప్రమాణముగల విద్యనేర్చి యుండవలెను. గ్రంథస్థమైన యింగ్లీషు, సాధారణంగా మాట్లాడుకొనే యింగ్లీషు యొక్క భాషాజ్ఞానము బాగుగా తెలిసి యుండుట ముఖ్యావసరమై యున్నది. వయస్సు 17½ మొదలు 28 సం॥ల లోపు. యుద్ధసమయమున విమానములో పనిచేయునప్పుడు శ్రమకోర్చి వుండవలెను కావున అభ్యర్థులు మంచి శరీర దార్ఢ్యత కలిగియుండవలెను. దృష్టి వర్ణదృష్టి ప్రమాణముగా వుండవలెను. సులోచనములు పెట్టుకొనగూడదు. గుండె, పూపిరితిత్తులు, మామూలు దేహారోగ్యము, బాగా వుండవలెను కనీసము ఎత్తు 64 అంగుళములు.

జీతము:—సెలెక్టుచేసికొనబడిన అభ్యర్థులు ఆఫీసరు కాడెట్సుగా తీసికొనబడుదురు. రోజుకు రు. 5-4 లున్నూ వివాహితులైనచో నెలకు రు 55/-లున్నూ యివ్వబడును. విమానమును నడపుటలో యెలిమెంటరీ ట్రెయినింగు జయప్రదముగా పూర్తిచేసినవారు నెలకు రు 405/-ల జీతము మీద కమీషన్డు ఆఫీసరు పైలట్ ఆఫీసరుగా నియమింపబడుదురు. ఈ హోదాలో వారు ఆరు నెలలు ప్రొబేషనరీగా వుండి నెలకు రు 490/-ల జీతము మీద పైలట్ ఆఫీసరుగా నియమింపబడెదరు. ఆరునెలలు తృప్తికరముగా పైలట్ ఆఫీసరు హోదాలో పనిచేసినతరువాత, నెలకు రు 530/-ల జీతముమీద ఫ్లయింగ్ ఆఫీసరుగా నియమింపబడుదురు. వివాహితులకు హెచ్చు జీతము యివ్వబడును.

ఐ. ఎ. ఎఫ్. లో చేరి విమానమునందు పనిచేయుడు

Fly with the I.A.F

మీచోటగల డిస్ట్రిక్టు మేజస్ట్రీటు, పోలీసు కమీషనరు, రిక్రూటింగు ఆఫీసరునుండి దరఖాస్తు ఫారము (I.A.F.Z. 2290) తెప్పుకొని మీ సమీపమున గల ప్రావిన్షియల్ సెలెక్షన్‌బోర్డు సెక్రటరీగారికి పంపుడు.

మద్రాసు: సెక్రటరీ, ప్రావిన్షియల్ బోర్డు, సెనేట్‌హౌస్, చేపాక్, ట్రిప్లికేన్, మద్రాసు.
ఐ. ఏ. ఎఫ్. జి. డి. ఆఫీసర్. రిక్రూటింగు టూరింగ్ పార్టీ
C/o టి. టి. ఆర్. ఓ. పుదుపేటరైన్సు, మౌంట్‌రోడ్ పోస్టాఫీసు, మద్రాసు.
లేక
ఐ. ఏ. ఎఫ్. జి. డి. ఆఫీసర్ రిక్రూటింగు టూరింగు పార్టీ
C/o టి. ఆర్. ఓ. కబ్బాన్‌రోడ్, బెంగుళూరు.